


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

ఆదివారం 07 సెప్టెంబర్ 2025

పేజీలు - 08


## జాతీయ స్థాయిలో నెంబర్ 1 సాధించాలి

**అధికారులుకు సూచించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**రాబోవు ఆరు నెలలే ఎంతో కీలకం**

**ఘనంగా సంపూర్ణత అభియాన్ సత్కార కార్యక్రమం**




**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** ఏడేళ్లలో జరిగిన అభివృద్ధిని స్ఫూర్తిగా తీసుకుని మరో ఏడాదిలో వైఎస్ఆర్ కడప జిల్లాను జాతీయ స్థాయిలో నెంబర్ వన్ స్థాయికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులకు సూచించారు. ఆకాంక్ష జిల్లా, ఆకాంక్ష బ్లాకుల్లో ఆరు విభాగాల్లో లక్ష్యాలను సాధించిన నేపథ్యంలో సంబంధిత భాగస్వామ్య శాఖల అధికారులు, ఫ్రంట్ లైన్ అధికారులు, సిబ్బందిని అభినందిస్తూ.. శనివారం కడప మాధవి కన్వెన్షన్ హాలులో "సంపూర్ణత అభియాన్ సత్కార కార్యక్రమం" ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా ఆకాంక్ష జిల్లా, బ్లాకుల లక్ష్య సాధనకు చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించి ఆయా శాఖలు ప్రదర్శించిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం ఏర్పాటైన సభలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే లు ఎడిపి భాగస్వామ్య శాఖల అధికారులు, ఫ్రంట్ లైన్ అధికారులు, సిబ్బందికి పథకాలను, ప్రశంసా పత్రాలను బహుకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ..మిగతా 2వపేజీలో



## చెరువులకు మహర్దశ



కడప బ్యూరో - మేజర్ న్యూస్

జిల్లా సాగునీటి వ్యవస్థలో కీలకమైన చెరువులకు మహర్దశ పట్టనుంది. కూటమి ప్రభుత్వం ఇరిగేషన్ ట్యాంకులు, కాల్వలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. తద్వార ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో అడుగులేస్తోంది. కడప జిల్లాలో రూ.73.08 కోట్లతో వంద చెరువులకు మరమ్మతులు చేయాలని సంకల్పించింది. ఆ మేరకు జిల్లా యంత్రాంగం ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపారు.

జిల్లాలోని మైక్రో ఇరిగేషన్ ట్యాంకులు, కాల్వలకు మరమ్మతులు చేపట్టి తద్వార మిగతా 2పేజీలో

- రూ.73.08 కోట్లతో వంద చెరువులకు మరమ్మతులు
- కట్టలు బలోపేతం.. కాల్వల్లో పూడిక తొలగింపు.. స్లూయిస్ మరమ్మత్తులకు ప్రాధాన్యత
- అనుమతించిన కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి
- పూర్తి స్థాయి డీపీఆర్ సిద్ధం చేస్తున్న అధికారులు
- నేడో.. రేపో పనులు ప్రారంభం?

‘జిల్లాలోని వంద చెరువులను ఆధునీకరించాలని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సంకల్పించడం అభినందనీయం. రూ.73.08 కోట్ల ప్రతిపాదనలకు ఆయన ఆమోదం తెలిపారు.’

## యానిమేటర్ రూ.3లక్షల నిధులు స్వాహా!

వార్త 5వ పేజీలో



టిడిపి యూనిట్ ఇంచార్జ్ మొగల్ చిన్న రహమతుల్లా ఆరోపణ

## రైతులను మోసగించిన కూటమి ప్రభుత్వం

5లో






## రైల్వే వంతెన నిర్మాణానికి భూమి పూజ

4లో




## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బొగ్గుడుపల్లెలో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించడమైనది. ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ వర్షాలు పడుతున్నయి కాబట్టి ప్రజలు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి అని, తొట్లు, నీటి డ్రమ్ములు, నీరు నిల్వ ఉంచుకొనే ఇతర పాత్రల పైన మూతలు ఉంచాలి అని, ఒక దోమ ఒక్కసారికి వంద నుండి రెండు వందల వరకు గుడ్లు పెట్టును కావున దోమను లార్వా దశలోనే అంతం చెయ్యాలి అని .దోమ గుడ్లు సాధారణంగా నీటి ఉపరితలంపై పెడతాయి. దోమ యొక్క జీవన చక్రం నాలుగు దశల్లో జరుగుతుంది.గుడ్డు దశ: నీటిలో పెడతాయి, 2-3 రోజుల్లో లార్వా అవుతాయి. లార్వా దశ : నీటిలో జీవిస్తుంది, 7%-%10 రోజులు ఉంటుంది. ప్యూపా దశ: 2%-%3 రోజులు ఉంటుంది, తర్వాత పెద్ద దోమగా మారుతుంది.పెద్ద దోమ దశ: నీటినుంచి బయటకు వచ్చి ఎగరడం మొదలు పెడుతుంది. దోమల ద్వారా వచ్చే ప్రధాన వ్యాధులు,ఎడిస్ దోమ ద్వారా డెంగ్యూ, చికున్‌గునియా,అనోఫిలిస్ దోమ ద్వారా మలేరియా,క్యూలెక్స్ దోమ ద్వారా ఫైలేరియాసిస్, జపనీస్ ఎన్‌సెఫలైటిస్ మొదలగు వ్యాదులు వస్తాయని సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమములో ఆరోగ్య కార్యకర్తలు సోమలింగారెడ్డి, లక్ష్మీదేవి ఆశా కార్యకర్త సావిత్రి పాల్గొన్నారు.

## ఆలయ పునః నిర్మాణానికి సహకారం

### వెల్లాలలో దాతకు సన్మానం



రాజుపాలెం,మేజర్‌న్యూస్: త్రేతాయుగం నాటి చరిత్ర కలిగిన వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయస్వామి ఆలయాల పునఃనిర్మాణంలో భక్తులు భాగస్వామ్యం అవుతున్నారు దాతలు ముందుకు వచ్చి సిఙఎఫ్ కాంట్రిబ్యూషన్ కు విరాళాలు అందిస్తున్నారు భక్తుల అందించే విరాళాలు పతి పైసా ఆలయ పునః నిర్మాణానికి ఉపయోగిస్తామని మండల టిడిపి నాయకులు దుద్దేల సుబ్బిరెడ్డితెలిపారు శనివారం కడప సాయిపేటకు చెందిన బండి ఆంజనేయులు కుటుంబ సమేతంగా శ్రీ చెన్నకేశవ సంజీవ స్వామిని దర్శించుకుని ఆలయ పునఃనిర్మాణానికి సి జి ఎఫ్ కాంట్రిబ్యూషన్ కింద రూ.2,00,116 లక్షల అందజేశారు దాత కుటుంబీకులను శ్రీ సంజీవరాయ స్వామి సన్నిధానంలో ఘనంగా సన్మానించారు టిడిపి నాయకులు దుద్దేల సుబ్బిరెడ్డి మాట్లాడుతూ శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వాముల ఆలయాల పునః నిర్మాణాలను ఈ ప్రాంతంలో లేని విధంగా నిర్మాణాలు ఉంటాయనితెలిపారు ఇప్పటికే శ్రీ సంజీవరాయస్వామి ఆలయ పునఃనిర్మాణం గ్రానైట్ రాయితో అద్భుతంగా నిర్మాణం జరుగుతుందన్నారు దాతలు ముందుకు వచ్చి ఆలయాల పునః నిర్మాణాలకు సహకారం అందించాలన్నారు ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి సహకారంతో వెల్లాల పుణ్యక్షేత్రం మరింత అభివృద్ధి చెందుతుంది అన్నారు శనివారం దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి పొట్లదుర్తి గ్రామానికి చెందిన యాతం రాజుబాబు యాదవ్ సహకారం అందించారు న్నారు దాత సన్మాన కార్యక్రమంలో సుంకు గారి నరసింహారెడ్డి ఆదినారాయణ రెడ్డి దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ రామ మోహన్ ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువులకు మహర్దశ!

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని ప్రభుత్వం సంకల్పించింది. ఆ మేరకు డీపీఆర్ సిద్ధం చేయాలని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి నీటి పారుదల అధికారులను ఆదేశించారు. జిల్లాలో మొత్తం 138 నీటిపారుదల ట్యాంకులు ఉన్నాయి. వీటి కింద 42,904.12 ఎకరాల ఆయకట్టు ఉన్నట్లు తెలుస్తోంది. అందులో 100 చెరువులకు రిపేర్లు, రినోవేషన్, రిస్టోరేషన్ (ఆర్ఆర్ఆర్ ఫేస్-3) కింద అభివృద్ధి పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఈ వంద ట్యాంకులకు కట్టలు, ఇన్‌వాయిన్‌లు, స్లూయిస్, సరఫరా ఛానెల్ల మరమ్మతులు అవసరం అని అధికారులు ఇదివరకే గుర్తించారు. ఈ పనులకు రూ.73.08 కోట్లు నిర్వహణ వ్యయం అవుతుందని అంచనా వేశారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి నీటి పారుదల శాఖ సమీక్షలో చెరువుల మరమ్మతులపై చర్చించారు. అధికారుల ప్రతిపాదనలపై కలెక్టర్ ఆమోదం తెలిపారు. అయితే ఈ పనులను కరువు పీడిత ప్రాంతం, మారుమూల ప్రాంతాల అభివృద్ధి (ఆర్ఐఏడీ)కింద గల 24 మండలాలను అనుసంధానం చేయాలని ఆదేశించారు. వంద చెరువులకు సంబంధించి పూర్తి స్థాయి నివేదిక (డీపీఆర్) సమర్పించాలని సూచించారు. వాస్తవానికి.. గత కొన్నేళ్లుగా జిల్లాలో చెరువులు సరైన మరమ్మతులకు నోచుకోలేదు. కట్టలు బలహీన పడ్డాయి. కాల్వలు.. స్లూయిస్ దెబ్బతిని చెరువుల రూపురేఖలు మారిపోయాయి. చాలా వాటిలో పూడిక తీయకపోవడంతో నీరు నిల్వ ఉండటం లేదు. ఫలితంగా చెరువులు మైదానాళ్ళ మారిపోయాయి. ఉపాధి హామీ పథకం కింద అక్కడక్కడ చెరువుల్లో పూడిక తీసినట్లు చెప్పినా ఫలితం మాత్రం కనిపించలేదు. దీంతో ఆయకట్టుకు చుక్కనీరు అందని పరిస్థితి. మరికొన్ని ప్రాంతాల్లో చెరువులు పూర్తి స్థాయిలో ఆక్రమణకు గురయ్యాయి. చెరువు ఉన్నట్లు ఆనవాళ్ళు కూడా కనిపించటం లేదు. ఇటీవల రెవెన్యూ రికార్డుల పరిశీలనలో ఈ విషయం స్పష్టంగా వెల్లడైంది. దీంతో చెరువుల కింద ఆయకట్టు క్రమేపీ తగ్గిపోతోంది.

వీటన్నింటి దృష్ట్యా జిల్లాలోని వంద చెరువులను ఆధునీకరించాలని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సంకల్పించడం అభినందనీయం. రూ.73.08 కోట్ల ప్రతిపాదనలకు ఆయన ఆమోదం తెలిపారు. పూర్తి స్థాయి డీపీఆర్ లు సిద్ధం కాగానే మరమ్మత్తు పనులు చేపట్టే అవకాశం ఉంది. ఏది ఏమైనప్పటికీ జిల్లాలో చెరువులకు మహర్దశ పట్టనుందని చెప్పవచ్చు.

# జాతీయ స్థాయిలో.. నెంబర్ 1 సాధించాలి!

(మొదటి పేజీ తరువాయి)



వైఎస్ఆర్ కడప ఆకాంక్ష జిల్లాలో ఎంపిక కాబడిన చింతకొమ్మదిన్నె, జమ్మలమడుగు ఆకాంక్ష బ్లాక్ లలో నీతీ ఆయోగ్ గుర్తించిన 6 అంశాల్లో "సంపూర్ణత అభియాన్" కార్యక్రమాన్ని సంభందిత శాఖలైన వైద్య ఆరోగ్య, శిశు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, విద్య, నైపుణ్యాభివృద్ధి, వ్యవసాయ, పట్టణాభివృద్ధి మొదలైన శాఖల ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ప్రభుత్వము గుర్తించిన ఆరు ముఖ్యమైన ఇండికేటర్స్ (జీవన ప్రమాణాలు మెరుగు పరచటలో) సంబంధించి సంతృప్తికర స్థాయిని పొందడమే సంపూర్ణత అభియాన్ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. అయితే ఫిబ్రవరి 2024 నాటికి ఆకాంక్ష జిల్లా, బ్లాకుల్లో వైద్య ఆరోగ్య రంగంలో ప్రెగ్నెన్ట్ ఉమెన్ సమస్యలను, ఐసిడిఎస్ లో బాలింత తల్లుల పోషకాహార సమస్యలు, విద్య శాఖలో ఎడ్యుకేషన్ లో మౌలిక సదుపాయలు, వ్యవసాయంలో సాయిల్ హెల్త్ కార్డులు పంపిణీ, గ్రామీణాభివృద్ధి రంగాలలో ఎస్ హెచ్ జీ గ్రూపులకు బ్యాంకు రుణాలు అందజేయడం.. వంటి ఆరు అంశాల్లో జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకుని వచ్చే సంపూర్ణత అభియాన్ అభివృద్ధి లక్ష్యాన్ని 100 శాతం సంతృప్తికర స్థాయిలో సాధించినందులకు గాను నీతి ఆయోగ్ మన జిల్లాకు మొదటి ర్యాంకును ప్రకటించడం జరిగిందన్నారు. ఆరు ప్రమాణికాల్లో అభివృద్ధిని ఆకాంక్షిస్తూ.. 2018 నుండి ఇప్పటి వరకు పూర్తిస్థాయి అభివృద్ధిని సాధించడం జరిగిందన్నారు. అందుకు కృషి చేసిన ఆయా శాఖలకు చెందిన అధికారులు, సిబ్బందిని అభినందిస్తున్నామన్నారు. ఇంకా కొన్ని పారామీటర్లకు సంబంధించి.. క్షేత్ర స్థాయిలో సంతృప్త స్థాయిని అలాగే కొనసాగించేందుకు సంబందిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి... అధిగమించిన లక్ష్యాల రేటింగ్ ను తిరిగి క్రిందకు పడిపోకుండా కాపాడాల్సిన బాధ్యత అధికారులపై వుందన్నారు. మౌలిక వసతులు, ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ ఎడ్యుకేషన్, లర్నింగ్ పర్ఫార్మెన్స్ లో ఇంకా ప్రగతి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఫైనాన్సియల్ ఇంక్లుషన్స్ మరింత సమర్థవంతంగా సాగేందుకు అన్ని రకాల బ్యాంకింగ్ రంగ అధికారులు, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు కృషి చేయాల్సి ఉందన్నారు. అనున్న మరో మాసంలో.. జిల్లాలో మండల, గ్రామ స్థాయి వరకు అన్ని అంశాల్లో అందుబాటులో ఉన్న డేటా సహాయంతో అన్ని శాఖల అధికారులు.. ఎంత అభివృద్ధి సాధించాం, ఆ ప్రగతి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎంత మేరకు సాధించాం, ఇంకా సాధించాల్సిన వనరులు, ఆర్థిక అవసరాలకు సంబంధించిన పూర్తి స్థాయి వివరాలతో.. నివేదికలు తయారు చేసి త్వరలో జరిగే రివ్యూ సమావేశంలో సమర్పించాలన్నారు. ఈ విషయంలో ఆయా అంశాలకు సంబంధించి మనకు అందుబాటులో ఉన్న యంగ్ ప్రొఫెషనల్స్ సహాయ సహకారాలు తీసుకొని.. క్షేత్ర స్థాయిలో సంతృప్త స్థాయిలో లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు.

**రాబోవు ఆరు నెలలే ఎంతో కీలకం...**

ఆకాంక్ష జిల్లా, బ్లాకుల్లో రాబోవు ఆరు నెలల్లో మనం సాధించవలసిన లక్ష్యాలను సంతృప్త స్థాయిలో అధిగమించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో పి4 పథకంలో భాగంగా "స్టార్ట్ అప్ కడప" ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సెంటర్ నిర్మాణం కోసం పునాది వేయడం జరిగింది. జిల్లాలో 85 వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగులో ఉన్నాయని, జిల్లా అధిక వృద్ధిలో ఉద్యాన పంటలు కీలక పాత్ర పోషిస్తోందనడంలో అతిశయోక్తి లేదన్నారు. అలాగే సూక్ష్మనీటి సాగు పథకం ద్వారా జిల్లాలో ఉద్యాన పంటలకు మంచి సహకారం అందివ్వడం జరుగుతోంది. డ్వామా పథకం ద్వారా జిల్లాలో నీటిని పొదుపు చేస్తూ.. వాటర్ హార్వెస్టింగ్ పనులను లక్ష్యాలను అధిగమించి పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని కెనాల్స్ పరిధిలోని చెరువులను పునరుద్దరించి భూగర్భ జలాలను రిస్టోర్ చేయడం జరుగుతోందన్నారు. అభ్యసన సమర్థ్యాలను మెరుగు పరచడంలో జిల్లా ముందంజలో ఉందన్నారు. ఫైనాన్సియల్ ఇంక్లుషన్ లో భాగంగా 6 పారామీటర్లకు సంబంధించి జిల్లాలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో కూడా అన్ని రకాలుగా ముందంజలో ఉన్నామన్నారు. స్కిల్ దేవలప్మెంట్ కు సంబంధించి రూరల్, అర్బన్ లెవెల్ లో అనేక నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. రానున్న ఆరు నెలల్లో మరిన్ని సాంకేతిక నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించి అనేక రకాల విద్యా ఉపాధి, ఉద్యోగ అవకాశాలను జిల్లా యువతకు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

**అభివృద్ధి లక్ష్యసాధనలో ప్రత్యేక గుర్తింపు పొందాలి...**

కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ... ఆకాంక్ష జిల్లాల మరియు బ్లాకుల అభివృద్ధి లక్ష్యసాధనలో నే కాకుండా వైఎస్ఆర్ కడప జిల్లా మరో సంవత్సరంలో రాష్ట్రస్థాయిలోనే కాకుండా దేశ స్థాయిలో కూడా ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనేక రకాలైన సహజ వనరులు అందుబాటులో ఉన్నాయని, స్థానిక వనరులను సద్వినియోగం చేసుకుంటూ జిల్లా కలెక్టర్ సరికొత్త ఆలోచనలతో జిల్లాను గ్రామీణ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి తీసుకువెళుతున్నారన్నారు. తమ వంతు కృషిగా జిల్లా యంత్రాంగం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో అన్ని విధాల సహకారాలు ప్రభుత్వం నుంచి అందిస్తామన్నారు. ఆస్పిరేషన్ జిల్లాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ చేపట్టిన ఆలోచనలు రాష్ట్రంలోనే ఆదర్శనీయంగా మారాయన్నారు. జిల్లాలో మొట్టమొదటిసారిగా ఏర్పాటుచేసిన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ ద్వారా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని రుచికరంగా సూచిక ఆరోగ్యకరంగా వేగవంతంగా బడి పిల్లలకు అందజేయడం జరుగుతుంది ఈ స్మార్ట్ కిచెన్ లను జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో అమలు చేయడం జరుగుతోందన్నారు. అంతేకాకుండా ఎక్కడో పట్టణాల్లో నగరాల్లోనే ఉండే స్కిల్ డెవలప్మెంట్ అందించే కడప స్టార్ట్ అప్ సెంటర్ ని మన జిల్లా కేంద్రం నిర్మాణానికి.. సరికొత్త ఆలోచనతో పునాది వేశారన్నారు. జిల్లా మరో ఆరు నెలల్లో ఆ కేంద్రం పూర్తి అయితే జిల్లాలోని యువతకు ఉపాధి అవకాశాల కోసం సాంకేతిక నైపుణ్యాలను అందించగలుగుతామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు అభివృద్ధి సాధనకు చిహ్నంగా హస్త ముద్రికలను అద్దాడంతో పాటు.. జిల్లాకు హాష్ ట్యాగ్ కొటేషన్లను కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి హజరతయ్య, డిఎంహెచ్ఓ డా. శ్రీ నాగరాజు, ఐసిడిఎస్ పిడి రమాదేవి, డీఈవో శంశుద్దీన్, డివిఓ చంద్రా నాయక్, డిఆర్డీఏ పిడి రాజ్యలక్ష్మి, ఎల్డిఎం జనార్దనం, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, నీతి ఆయోగ్ యంగ్ ప్రొఫెషనల్స్ తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల మెడికల్ కాలేజీని ప్రభుత్వ రంగంలోనే నిర్వహించాలి

### ప్రజా ఆరోగ్యాన్ని కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెడుతున్న చంద్రబాబు పిపిపి విధానాన్ని విరమించుకోవాలి

### పులివెందుల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల మెడికల్ కాలేజీని ప్రైవేటు పరం చేస్తూ రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పులివెందుల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి శనివారం స్పెషల్ కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్త మెడికల్ కాలేజీలకు సంబంధించి ఏపీ మంత్రి వర్గం తీసుకున్న పిపిపి (ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం) నిర్ణయం పేదల ఆరోగ్యాన్ని గాలికి వదిలేయడమేనని అన్నారు. పేదల అభివృద్ధిని కాంక్షిస్తున్నా పి ఫోర్ పథకం ద్వారా పేదల జీవితాల్లో వెలుగు నింపుతున్నానని పలుకుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి పేదల ఆరోగ్యాన్ని ప్రైవేటు చేతుల్లో పెడుతున్నాడని ఆరోపించారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో దాదాపు 17 మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని మొదలుపెట్టారు. అందులో పులివెందుల మెడికల్ కాలేజ్ ఒకటి పులివెందుల లలోని మెడికల్ కాలేజ్ భవనాలు 90 శాతం పూర్తయి మెడికల్ కాలేజీలో అవసరమైన ఎక్సరే, సిటీ స్కాన్, ఎమ్మారై లాంటి పరికరాలు దాదాపుగా అమర్చిన తర్వాత ఏరియా హాస్పిటల్ గా ఉన్నప్పుడు 50ఓపి నుంచి మెడికల్ కాలేజీ గా మారిన తర్వాత 500 ఓపి సంఖ్య పెరిగిన తర్వాత కూడా కూటమి ప్రభుత్వం కేవలం రాజకీయ కక్ష సాధింపు ధోరణితో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పులివెందుల మెడికల్ కాలేజీ కి కేటాయించిన 50 ఎంబిబిఎస్ సీట్లు రద్దు చేయమని అక్కడ భవనాలు పూర్తికాలేదు కనీస సౌకర్యాలు లేవు మెడికల్ కాలేజ్ నిర్వహించడం ఏమాత్రం సాధ్యం కాదని కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకి లెటర్ రాసి పులివెందుల ప్రాంతంపై తనకున్న వ్యక్తిగత రాజకీయ ప్రతీకార ధోరణి బయటపెట్టారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ కనీసం భవనాలను పరిశీలించకుండా మీడియా సమావేశంలో భవనాలే లేవు నిర్వహించడం ఎలా అని మాట్లాడ్డం ఇది ముమ్మాటికి కూటమి ప్రభుత్వానికి పులివెందుల ప్రాంత ప్రజల పైన పైన ఉన్న రాజకీయ వివక్షనేనని అర్థమవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో హరిప్రసాద్,కమల్ బాషా, జవహర్,రంతు తడితరులు పాల్గొన్నారు.

# దువ్వూరు మండల వాసి చింతమాను రాముకు డాక్టరేట్ ప్రదానం



దువ్వూరు, మేజర్‌న్యూస్ : వివిధ రంగాలలో విశిష్ట సేవలకు గాను ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ హెూసూర్ లో నిర్వహించిన గౌరవ డాక్టరేట్ పట్టా ప్రదానోత్సవంలో,దువ్వూరు మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త మరియు నిర్వాహకుడు చింతమను రాము సామాజిక సేవా రంగంలో చేసిన సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ తో సత్కరించబడ్డారు. గౌరవ డాక్టరేట్ అందుకున్న తర్వాత రాము మాట్లాడుతూ "స్నేహితులు మరియు శ్రేయోభిలాషుల సహకారంతో, నేను సామాజిక సేవలో పాల్గొనగలిగాను అని అన్నారు. సమాజ అవసరాలను టాన్ విభిన్న సేవను గుర్తించి, వారు అంకితభావానికి గుర్తింపుగా యూనివర్సిటీ నాకు గౌరవ డిగ్రీని డాక్టరేట్ ప్రదానం చేయడం నాకు చాలా సంతోషంగా ఉంది. భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించాలని ఆశిస్తున్నాను.తాను పనిలో నిమగ్నమై ఉంటానని, పేదలకు, కార్మికులకు సహాయం చేస్తానని, వారి అభ్యున్నతికి కృషి చేస్తానని ఆయన అన్నారు. వైయస్సార్ కడప జిల్లా దువ్వూరు మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన రాము కు డాక్టరేట్ రావడం పట్ల జిల్లెల్ల గ్రామస్తులు, మండల వాసులు, మేధావులు రాజకీయ నాయకులు హర్షం వ్యక్తం చేశారు

# ఉల్లికి కనీస మద్దతు ధర క్వింటా కు 3వేల రూపాయల కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేసే వరకు పోరాటం

### కడప కలెక్టరేట్ వద్ద ఉల్లిగడ్డలు పెట్రోల్ పోసి తగలబెట్టి నిరసన




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఉల్లికి కనీస మద్దతు ధర క్వింటా కు 3వేల రూపాయల కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేసే వరకు పోరాటం చేస్తామని శనివారం స్థానిక కలెక్టరేట్ వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఉల్లి రైతుల ఆందోళనలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరించారు. ఈ సందర్భంగా రైతులు ఉల్లిగడ్డలు పెట్రోల్ పోసి తగలబెట్టి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ఉల్లి సాగు చేసే జిల్లాలలో కడప జిల్లా కూడా ప్రధానమైనది కడప జిల్లాలో దాదాపు పది వేల ఎకరాల ఉల్లి సాగు చేసినట్లు ప్రాథమిక సమాచారం అయితే ఉల్లి ధర ఎన్నడూ లేని విధంగా పూర్తిగా పడిపోయింది క్వింటా వెయ్యిరూపాల కూడా లేదు ప్రభుత్వం 1200 రూపాయలు ప్రకటించి కొనుగోలు చేస్తాము అంటున్నది 1200రూపాయలకు అమ్మితే కనీసం పెట్టుబడులు కూడా ఎల్లవు . ఉల్లి ఎకరం సాగు చేయడాని సేద్యము విత్తనాలు ఎరువులు ,పురుగు మందులు ,వ్యవసాయ కూలీలు, వ్యవసాయ మూలధనం వ్యయం తోపాటు నాలుగు నెలల పాటు ఇంటిల్లిపాది కంటికి రెప్పలా చూసుకోవాలి. చీడలు , తెగులు, వైరస్ లు వాతావరణ ప్రభావాలను అన్నింటినీ అధిగమించి పంట దిగుబడి చేతికి వచ్చేదాకా ఎకరాకు దాదాపు 80 వేల దాకా ఖర్చు అవుతుంది ఒక్క ఎకరాకు 70 క్వింటాలు దిగుబడి వచ్చినా ప్రభుత్వం ప్రకటించిన 1200 రూపాయలకు అమ్ముతే కనీసం పెట్టుబడులు కూడా రావు. ధర వచ్చేదాకా నిల్వ చేయడానికి కావలసిన చల్లని గిడ్డంగులు ( కోల్డ్ స్టోరేజ్) కూడా ప్రభుత్వం ఏర్పాటు చేయలేదు . మరోవైపు మార్కెట్లో ధరలు అధికంగా ఉన్నాయి. రైతుల వ్యవసాయ ఉత్పత్తులకు వినియోగదారులు మధ్య ధరల వ్యత్యాసం నివారించేందుకు , చీకటి మార్కెట్ల నివారణకు రైతులు నష్టపోకుండా ఉండేందుకు ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం చెప్తున్నప్పటికీ ఆచరణ మాత్రం లేదు . రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం , ప్రభుత్వాలు తగినంత మద్దతు ధర కల్పించకపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోయి అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకునే దీన స్థితికి ప్రభుత్వాలు తీసుకువస్తున్నాయి . కావున ఉల్లి రైతులను ఆదుకోవడం కోసం డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ సిఫారసులు ప్రకారం కనీసం మద్దతు ధర క్వింటాకు 3000 రూపాయలు కేటాయించి ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని లేకపోతే భవిష్యత్తులో రైతులు చేయబోయే ఆందోళనకు జరిగే పరిణామాలకు ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. అనంతరం కలెక్టరేట్ ఏవో విజయ్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు.

# సచివాలయ ఉద్యోగుల సమస్యలు పై అధికారుల దృష్టికి పంపండి

### గ్రామ వార్డ్ సచివాలయ ఉద్యోగుల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొట్టిటి సిద్దేశ్వర రెడ్డి



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండల పరిషత్ ఆఫీసు నందు ఎంపీడీవోకు వినతి పత్రం అందజేసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పి. సిద్దేశ్వర రెడ్డి మాట్లాడుతూ మన మిత్ర వాట్సాప్ సేవ గురించి ఇంటి, ఇంటికి వెళ్లి సచివాలయ ఉద్యోగులను వాలంటీర్ లాగా క్లస్టర్ మ్యాపింగ్ చేసి కాంపెయిన్ ను చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం,సచివాలయం ఉద్యోగుల ఆత్మ గౌరవం దెబ్బతీయడమే గ్రామ వార్డ్ సచివాలయ ఉద్యోగుల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పొట్టేటి సిద్దేశ్వర రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు . ఇదే విషయం పై కలసపాడు, ఎంపీడీఓ మహబూబ్ బీ కి వినతి పత్రం అందజేసి, పై అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సచివాలయ ఉద్యోగుల తరపున విజ్ఞప్తి చేయడం జరిగింది. తర్వాత ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సచివాలయ ఉద్యోగులతో కలిసి నిరసన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా సిద్దేశ్వర రెడ్డి మాట్లాడుతూ. గత ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ వాలంటీర్, సచివాలయ సిబ్బంది అనే రెండు అంగాలతో ఏర్పాటుచేసింది. వాలంటీర్ ప్రతి 50 కుటుంబాలకు వారధిలా పనిచేసి సేవలు అందించారు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత వాలంటీర్ వ్యవస్థను తొలగించింది.వారి బాధ్యతలు ఎటువంటి ప్రతిఫలం లేకుండా సచివాలయ సిబ్బందికి అప్పగించబడ్డాయి.ప్రస్తుతం ఒక సచివాలయ ఉద్యోగికి వివిధ సర్వే ల పేరు తో 150%-%200 కుటుంబాలు కేటాయిస్తున్నారు.ఇది వాలంటీర్ కంటే మూడింతల నుండి ఐదింతల భారం.సామాజిక, ఆర్థిక, విద్య, వైద్య, ఉపాధి తదితర అన్ని రకాల సర్వేలను మాపై మోపుతున్నారు. ఈ పనులకు ఎటువంటి శిక్షణా, సదుపాయాలూ ఇవ్వలేదు. సచివాలయ ఉద్యోగులు మాతృ శాఖ పనులతో పాటు ఇతర శాఖల పనులు కూడా చేయమని మండల అధికారుల ద్వారా బలవంతం చేస్తున్నారు.డాష్‌బోర్డులు, టార్గెట్లు పేరిట పై అధికారులు వేధిస్తున్నారు.సచివాలయ సిబ్బందిలో 50% మహిళలే ఉన్నారు.సర్వేలకు వెళ్లినప్పుడు సామాజిక వేధింపులు ఎదుర్కొంటున్నారు.భద్రత సమస్యల వలన భయపడుతున్నారు.ప్రతి సర్వేలో ఆధార్, బయోమెట్రిక్, ఓటీపీలు సేకరించడం వల్ల ప్రజలు సహకరించడం లేదు.కొంతమంది సైబర్ నేరగాళ్లు సచివాలయ సిబ్బంది పేరుతో ప్రజలకు ఫోన్ చేసి మోసం చేసే అవకాశం లేకపోలేదు. క్షేత్ర స్థాయిలో ఒత్తిడి తో పని చేసే సచివాలయ ఉద్యోగుల సంక్షేమం, ఉద్యోగ ప్రయోజనాలు లాంటి అంశాల్లో ప్రభుత్వం ఎటువంటి శ్రద్ధ చూపడం లేదు.కానీ సర్వేల విషయంలో మాత్రం ఒత్తిడి పెడుతున్నారు.సర్వే పూర్తి కాలేదన్న కారణంతో విచారణ లేకుండానే కొంతమందిని సస్పెండ్ చేస్తున్నారు.ఇటీవల కొంతమంది ఉద్యోగులు తీవ్రమైన మానసిక ఒత్తిడి జయించలేక ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఉన్నత విద్యా అర్హత కల్గిన సచివాలయ సిబ్బంది కి స్పష్టమైన జాబ్ చార్ట్ రూపొందించి వారి సేవలను సరైన రీతిలో వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ను కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమం లో కలసపాడు మండల సచివాలయ ఉద్యోగులు వెంకట రాము, యస్వంత్ సాయి, రాజేష్, త్రివేణి,నరసింహ, కార్తీక్,సుజిత, మేఘన, నాయబ్ రసూల్, కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నమస్తే ప్రోగ్రాం ప్రారంభం

### బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి




**బద్వేల్, మేజర్‌న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు ప్రవేశపెట్టబడిన నమస్తే ప్రోగ్రాంనుశనివారం మున్సిపల్ మీటింగ్ సమావేశ మందిరంలో బద్వేల్ మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమీషనర్ గారు మాట్లాడుతూ ఎలాంటి ఆదరణకు నోచుకోని వ్యర్థ పదార్థాలు సేకరించే వ్యక్తుల శ్రేయస్సు కోసం ఈ నమస్తే ప్రోగ్రాం అనేది నూతనముగా ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం వ్యర్థ పదార్థాలు అయినటువంటి ప్లాస్టిక్, చిక్కెంటుకలు మరియు చెత్త మొదలగు పదార్థాలను సేకరించి వ్యాపారం చేసుకునేటువంటి వ్యక్తులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని మీ జీవితాలలో మెరుగైన మార్పులు కొరకు మీరందరూ కూడాఈపథకాన్నిఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నవజీవన్ ఆర్గనైజేషన్ స్టేట్ ట్రైనింగ్ కోఆర్డినేటర్ శ్రీ మారుతి ప్రసాద్ గారు మాట్లాడుతూ నమస్తే ప్రోగ్రాము ఉమ్మడి కడప జిల్లాలో మొట్టమొదటి సారిగా బద్వేల్ మున్సిపాలిటీలో ప్రారంభం చేసినందుకు మున్సిపల్ కమీషనర్ కి నవజీవన్ ఆర్గనైజేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని మారుతి ప్రసాద్ రావు గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డైరెక్టర్ మల్హోత్రా ను సన్మానించిన టిడిపి నాయకులు వెంకటసుబ్బయ్య నాయుడు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ మైదుకూరు నియోజక ఇంచార్జీ మల్హోత్రాను రాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ గా పదవి చేపట్టిన సందర్భంగా దువ్వూరు తెలుగుదేశం పార్టీ నాయకులు పెంచికలపాటి వెంకటసుబ్బయ్య నాయుడు శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య నాయుడు మాట్లాడుతూ మల్హోత్రా కూటమికి చేసిన సేవకు ఫలితంగా పార్టీ గుర్తించి రాష్ట్రస్థాయి డైరెక్టర్ పదవి ఇచ్చి గౌరవించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్‌కు పార్టీ సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మల్హోత్రా మరిన్ని గొప్ప పదవులు పొందాలని అయన తెలిపారు.

# పకడ్బందీగా ఉల్లి కొనుగోలు

## రైతులకు సమాచార నిమిత్తం కంట్రోల్ రూమ్

## జిల్లా కలెక్టరు డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఉల్లి పండించి ఈ క్రాఫ్ చేయించుకున్న రైతుల నుండి ప్రభుత్వం ఉల్లి ఒక క్వింటాల్ రూ. 1200 ధర పై మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయు ప్రక్రియ సెప్టెంబర్ 4వ తేది నుండి జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, ఈ కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు డా.శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టరు టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో జరుగుతున్న ఉల్లి కొనుగోలు ప్రక్రియ పై జిల్లా జాయింట్ కలెక్టరు అదితి సింగ్, వ్యవసాయ, మార్క్ ఫెడ్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ..జిల్లాలో ఉల్లి పంట కొనుగోలు కొరకు 2 కొనుగోలు కేంద్రాలు వ్యవసాయ మార్కెట్ కమిటీ(ఏఎంసి) కమలాపురం, మైదుకూరు నందు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ నెల 4 నుండి పంట కొనుగోలు ప్రక్రియ ప్రారంభించారని, ఈ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి ఉల్లి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ ఉల్లి పంటను ఆరబెట్టి గ్రేడింగ్ మరియు శుభ్రం చేసుకొని యార్డుకు తీసికొని వచ్చేలా, కేవలం ఈ క్రాఫ్ నందు నమోదు చేసుకున్న రైతులు మాత్రమే తమ పట్టాదారు పాసు పుస్తకం , ఆధార్ కార్డు తో పాటు రైతు సేవా కేంద్ర సిబ్బంది ఇచ్చు ఉల్లిపంట నమోదు సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలు మార్కెట్ యార్డుకు వచ్చు సమయంలో తప్పనిసరిగా తీసికొని వచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ అవకాశమును జిల్లాలో ఉల్లిపంట పండించిన ప్రతి రైతు సద్వినియోగం చేసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ఉల్లి రైతులకు సమాచార నిమిత్తం కంట్రోల్ రూమ్- 7095621491 మరియు ఎం.పరిమళ జ్యోతి, ఏపి మార్కెఫెడ్ జిల్లా అధికారి ను సంప్రదించవచ్చునని తెలిపారు.

## విద్యా రంగ సమస్యలను పరిష్కరించండి

### ఎస్సార్ వెంకట జనార్ధన రెడ్డి



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని ఆయన స్వగృహంలో కలిసి ఉపాధ్యాయ రంగం ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఎస్ ఆర్ వెంకట జనార్ధన రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మహమ్మద్ రిజ్వానలి, కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు పోలు నాగేంద్రారెడ్డి ఒంటెద్దు సుధాకర్ రెడ్డి లతో కలిసి విన్నవించడం జరిగింది. ఈ సందర్భంగా వారితో పలు విషయాలు మాట్లాడుతూ 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి మెమో 57 అనుసరించి వెంటనే పాత పెన్షన్ అమలు చేయాలని, పెండింగ్ డిఏలను చెల్లించాలని, ఉద్యోగస్తులకు మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించి పిఆర్సి కమిటీని నియమించాలని, అంతర్ జిల్లా బదిలీలు పారదర్శకంగా జరిగేలా చూడాలని కడప జిల్లాలో పోస్టులు ఖాళీ లేవని చెప్పకుండా అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి బదిలీలు జరపాలని కోరడం జరిగినది. అలానే గెస్ట్ ఫ్యాకల్టీ లకు వేతనాన్ని పెంపుదల చేసిందనుకు గెస్ట్ ఫ్యాకల్టీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార మార్గం చూపుతామని ఎస్సార్ వెంకట జనార్ధన రెడ్డి తెలిపారు.

# రైల్వే వంతెన నిర్మాణానికి భూమి పూజ

### కొప్పర్తి ఇండస్ట్రియల్ ప్రాజెక్టుకు వేగవంతమైన రహదారి - భూమి పూజలో - ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి





**వల్లూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లి గ్రామ సమీపంలో రైల్వే వంతెన నిర్మాణానికి శుక్రవారం ఉదయం భూమి పూజ కార్యక్రమం చేశారు, సుమారు రు 50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ వంతెన కొప్పర్తి ఇండస్ట్రియల్ అభివృద్ధికి అనుగుణంగా చేపట్టబడింది, ఈ కార్యక్రమంలో కమలాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని భూమి పూజ చేశారు, నిర్మాణ బాధ్యతను ఆర్ ఆర్ ఆర్ కన్స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ స్వీకరించగా, కాంట్రాక్టర్ ఎం.వి.వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో పనులు ప్రారంభమవుతున్నాయి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొప్పర్తి పరిశ్రమల అభివృద్ధికి రవాణా సౌకర్యాలు అత్యంత కీలకం. ఈ రైల్వే వంతెన నిర్మాణం పూర్తయితే, పరిశ్రమల వద్దకు చేరువలోని గ్రామాల ప్రజలు, రైతులు సులభంగా రాకపోకలు సాగించగలుగుతారు, ఇది కేవలం వంతెన కాదు, ప్రాంతీయ అభివృద్ధికి మెరుగైన మౌలిక వసతులకు తోడుగా ఉంటుంది, రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలలో కమలాపురం నియోజకవర్గంలో మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొప్పర్తికి ఎన్నో ఇండస్ట్రియల్ తెప్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలనదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు, అనంతరం రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి లకు శాలవతో ఘనంగా సన్మానం చేసి రైతులకు అండగా నిలుస్తున్న పుత్తా వారికి రైతులకు గుర్తుగా ధాన్యంతో ఎద్ల బండి రూపంగా బహుమతి బహూకరించారు, ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఏఈ దుర్గాప్రసాద్, ఏఈఎన్ కిషోర్, వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు సొసైటీ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డి, యర్రమాచు రామసుబ్బారెడ్డి, యర్రమాచు భాస్కర్ రెడ్డి, ఫైర్ శివారెడ్డి, శివ కేశవరెడ్డి, గురు ప్రసాద్ రెడ్డి టిడిపి నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

## పోతురాజు స్వామి భక్తుల కోసం పాత మార్కెట్‌లో ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** పోతురాజు స్వామి భక్తుల కోసం పాత మార్కెట్ లో ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని ప్రొద్దుటూరు శివశక్తి ఆధ్యాత్మిక చైతన్య వేదిక వారు కోరారు. శనివారం వారు ఈ విషయమై స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ చింతా రవిచంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ పాత మార్కెట్ లో వున్న పోతురాజు స్వామి దేవాలయం చుట్టు పక్కల పూర్తిగా అన్యాక్రాంతమై దేవాలయంలో పూజలు చేసుకొనుటకు కూడా అవకాశం లేకుండా భక్తులకు ఇబ్బందిగా వున్నదని, ఆ ప్రాంతంలో మోటార్ సైకిల్ లు పార్కింగ్ చేసి అక్కడ దేవాలయం కూడా అగుపించని స్థితిలో ఆక్రమించారని వివరించారు. కావున కమిషనర్ స్పందించి వెంటనే ఆక్రమణ అయిన దేవాలయ ప్రాంగణాన్ని పరిశీలించి ఆక్రమణకు గురైన పోతురాజు స్వామి దేవాలయాన్ని వెంటనే రక్షించవలసినదిగా కోరారు. లేని పక్షంలో నిరసన వ్యక్తం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రొద్దుటూరు పట్టణాధ్యక్షులు వంకదారి నరేంద్ర రావు, ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం కమిటీ మెంబర్ శివ నాగిరెడ్డి, శివశక్తి ఆధ్యాత్మిక చైతన్య వేదిక సభ్యులు పాల్గొన్నారు.

## మమ్మల్ని అన్యాయంగా తొలగించారు

### వంట ఏజెన్సీ బిల్లులు చెల్లించని యెడల ఆత్మహత్యలే శరణ్యం. వంట ఏజెన్సీల ఆవేదన



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలం కవలకుంట్ల కె ఎస్ ఆర్ ఎమ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 14సంవత్సరాలుగా బి. వెంకటసుబ్బమ్మ, గాజుల లక్ష్మమ్మ బి పీరయ్య లు వంట ఏజెన్సీలుగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పాఠశాల నందు దాదాపు 200 కు పైగా విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు. ప్రభుత్వం నుండి సకాలంలో బిల్లులు అందిన, అందకపోయినా పిల్లలకు మాత్రం నాణ్యమైన, రుచికరమైన భోజనాలు అందిస్తున్నామని తెలిపారు. మాకు ఎటువంటి ముందస్తు సమాచారం (నోటీసులు) ఇవ్వకుండా వంట ఏజెన్సీ గా తొలగించడం ఎంతవరకు సమంజసం అన్నారు. మేము విద్యార్థులకు అందిస్తున్న భోజన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకోవాలన్నారు. ఏ పొరపాటు చేయని మమ్ములను అర్ధాంతరంగా, అన్యాయంగా తొలగించారని వారు ఆవేదన చెందారు. దాదాపు రెండు లక్షల 40 వేల రూపాయలు బకాయిలు రావలసిఉండగా తొలగించారంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. మాకు బిల్లులు చెల్లించని యెడల ఆత్మహత్యలే శరణ్యమని మీడియా ముందు తెలిపారు. ఈ విషయంపై ప్రధానోపాధ్యాయుడు శివకుమార్ ను వివరణ కోరగా... వంట ఏజెన్సీ వారు విద్యార్థులకు అందించే భోజనము బాగుంటుందని తెలిపారు. కానీ వంట ఏజెన్సీ వారిని తొలగించడం తమకు తెలియదన్నారు. మండల త్రీ సభ్య కమిటీ ( ఎంఈఓ, ఎమ్మార్వో, ఎంపీడీవో) ఆదేశాల మేరకు వారిని తొలగించడం జరిగిందని ఆయన తెలిపారు

## గుర్తుతెలియని మృతదేహానికి చివరి వీడ్కోలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు గుర్తుతెలియని వ్యక్తి మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి ఐదు రోజులు బందువులు ఎవరు లేకపోవడంతో రూరల్ పోలీసు సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి శనివారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, ట్రెజరర్ భార్గవ్ సాయి, అహమ్మద్ హుస్సేన్, కుళాయి రెడ్డి, నవీన్, కృప అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టి వెంకటలక్ష్మమ్మ, సుమన్ బాబు, ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో రామలింగేశ్వర స్వామి ఆలయ కలశ పున:ప్రతిష్ఠ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పెన్నానది తీరాన సాక్షాత్తు శ్రీరామచంద్రునిచే ప్రతిష్ఠితమైన శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం వేదపండితుడు విజయ్ బట్టార్ ఆధ్వర్యంలో విమాన శిఖర కలశ లఘు సంప్రోక్షణ, పున: ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది. వేకువజామున సైకతలింగానికి, రాజరాజేశ్వరి అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం విజ్ఞాపణము, మహా గణపతి పూజ రక్షాబంధనము, లోక కళ్యాణార్థం గణపతి, నవగ్రహ రుద్రహెూమాలను నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. శాంతి కలశాభిషేకం, మంత్రపుష్పం, విమాన శిఖర కలశ లఘు సంప్రోక్షణలను రుత్వికులు శాస్త్రానుసారం జరిపారు. ఇటీవల ఆలయంలోని శివుని గర్భాలయం పై ఉన్న విమానశిఖర కలశం కోతుల తాకిడి వలన దెబ్బ తినడంతో బంగారు పూతపూసిన కలశ ప్రతిష్ట చేయడం జరిగింది. పూజా కార్యక్రమానంతరం భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది. కార్యక్రమంలో ఈఓ శ్రీధర్, ఆలయ కమిటీ చైర్మన్ రాజారెడ్డి, మాజీ చైర్మన్ బుశెట్టి రాజశేఖర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసగించిన కూటమి ప్రభుత్వం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం రైతులను మోసగించిందని ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. శనివారం ఆయన 9న జరిగే అన్నదాత పోరు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు ఎరువులు సకాలంలో అందించకుండా రైతులను మోసగించడం వలన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రమంతటా ఈనెల 9 తారీఖున తలపెట్టిన ఎరువుల బ్లాక్ మార్కెట్ పై అన్నదాత పోరు నిర్వహిస్తున్నామని వివరించారు. గతంలో వైఎస్ఆర్ పాలనలో వ్యవసాయం పండుగ అనేలా రైతులకు ప్రయోజనం కలిగించారని, తర్వాత జగన్ మోహన్ రెడ్డి పాలనలో కూడా రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుకు గిట్టుబాటు ధర కల్పించారని వివరించారు. కానీ చంద్రబాబు పాలనలో వ్యవసాయం దండగా అన్నారని, ఆ విధంగానే రైతుల పట్ల ఆయన చర్యలు వున్నాయని విమర్శించారు. అన్నదాత సుఖీభవ మొదటి సంవత్సరం ఎగనామం పెట్టి, రెండవ సంవత్సరంలో కేవలం 7000 రూపాయలే ఇచ్చారని వివరించారు. కావున రైతుల సమస్యలపై తాము నిర్వహించే పోరులో రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి, ప్రొద్దుటూరు మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, ప్రొద్దుటూరు ఎంపిపి సానబోయిన శేఖర్ యాదవ్, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, ప్రొద్దుటూరు పార్టీ మండల ప్రెసిడెంట్ మార్తల ఓబుల్ రెడ్డి, ప్రొద్దుటూరు మున్సిపల్ కౌన్సిలర్లు వరికూటి ఓబుల్ రెడ్డి, కంకర సుబ్బారెడ్డి, రాగుల శాంతి, గుర్రం లావణ్య, జయంతి, మన్నె సత్యం, అనిల్, మరియు కో ఆప్షన్ మల్లికార్జున యాదవ్, వైయస్సార్సీపి పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అంగవైకల్య మహిళలను ఆదుకున్న సిఐ విజయ లక్ష్మి



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠం మండలం మద్దిరెడ్డి పల్లె గ్రామం యాదవ కులానికి చెందిన లక్ష్మీదేవి వయసు 50 సంవత్సరాలు ఇటీవల కాలంలో కాలికి గాయం కారణంగా అనారోగ్యానికి గురై షుగర్ అధికమవడంతో ఆ గాయమైన కాలును డాక్టర్లు తొలగించడంతో అంగవైకల్యానికి ఆవిడ గురైంది లక్ష్మీదేవికి తల్లిదండ్రులు భర్త పిల్లలు ఎవరు ఆదరించేవారు లేక అనారోగ్యానికి గురి చేదరించేవారు కరువయ్యారు పూట గడవడం కూడా కష్టమవుతున్న తరుణంలో గ్రామస్తులు లక్ష్మీదేవమ్మ దీనస్థితిని ఈ ప్రాంతవాసి కర్నూల్ జిల్లా ఆదోని సీఐగా విధులను నిర్వహిస్తున్న విజయ లక్ష్మికి గ్రామస్తులు విషయాన్ని తెలియపరచగా సీఐ విజయలక్ష్మి మానవతా దృవంతో ముందుకొచ్చి లక్ష్మీదేవి అనారోగ్య పరిస్థితి చూసి చలించి ఆమెకు వెయ్యి రూపాయల నిత్యవసర సరుకులు 4000 రూపాయలు నగదును వారి తండ్రి అయిన లెక్కల సిద్ధారెడ్డి చేతుల మీదుగా నేడు లక్ష్మీదేవి ఇంటి వద్దకు వెళ్లి ఆమెకు అందించడం జరిగింది ఇంకా ఎవరైనా సహాయం చేసే దాతలు ఉంటే ఆమెకు అందించాలన ఆమె వేడుకుంది సీఐ విజయలక్ష్మి తనకు సహాయం చేసినందుకుగాను ఆమెకు రుణపడి ఉంటానని లక్ష్మీదేవమ్మ తెలిపింది.

## వాసవి క్లబ్ వనిత క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఘన సన్మానం

### వాసవి క్లబ్ ఫౌండర్ కే.సి. గుప్తా గారి ఘనంగా జయంతి వేడుకలు..
### వాసవి క్లబ్ వారి సేవలను కొనియాడి వక్తలు..



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** వాసవి క్లబ్ వనిత క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు శనివారం స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం నందు ఘనంగా సన్మానము నిర్వహించారు. వాసవి క్లబ్ ఫౌండర్ కే.సి. గుప్తా గారి ఘనంగా జయంతి వేడుకలు సందర్భంగా శ్రీ వాసవి క్లబ్ వనితకుల ఆధ్వర్యంలో వారం రోజులు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వాసవి క్లబ్ అధ్యక్షుడు సిద్దయ్య వనిత క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనమ్మ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వారు మాట్లాడుతూ వాసవి క్లబ్ వారి సేవలు సామాన్యులకు ఒక వరం లాంటిది అని తెలిపారు.మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కే వి సుబ్బారావు మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవ నిరుపేదలైనటువంటి వారికి నిత్యవసర సరుకులు అదేవిధంగా ఆపద సమయంలో మేమున్నామంటూ భరోసా కల్పిస్తున్న వాసవి క్లబ్ వనిత క్లబ్ సభ్యులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం బద్వేల్ పట్టణంలోని పలు రకాల పత్రికలలో జర్నలిస్టు వృత్తిలో విధులు నిర్వహిస్తున్న పలువురు జర్నలిస్టులను ఆహ్వానించి జై వాసవి జై జై వాసవి. వాసవి క్లబ్ వ్యవస్థాపకులు. కే సి గుప్తా గారి జయంతి వారోత్సవాల సందర్భంగా రాష్ట్రమంతా జర్నలిస్టు వృత్తిలో విధులు నిర్వహిస్తున్న వారిని సన్మానించాలని పెద్దల ఆదేశాల మేరకు శనివారం బద్వేల్ అమ్మవారి శాలలో వాసవి క్లబ్ మనిత క్లబ్ ఆధ్వర్యంలో విలేకరులకు సన్మానం జరిగినది. సన్మాన గ్రహీతలు కొండపల్లి వెంకట సుభాష్ కుమార్ గారు. స్వతంత్ర ఛానల్..వార్త విలేఖరి వల్లంకొండు వెంకటరమణ గారు. మెంటా నాగేంద్ర గారుప్రజాశక్తి విలేఖరి. చెవుల ప్రసాద్ ఈనాడు విలేఖరి. చీదెళ్ల సుబ్బారావు టెన్ టీవీ ఛానల్ రిపోర్టర్..చీదెళ్ళ వెంకటసుబ్బయ్య. మన తెలుగు టీవీ ఛానల్. పలువురి జర్నలిస్టులకు వారు గర్వంగా సన్మానించారు. మా ఆహ్వానం మేరకువచ్చిన ప్రతి ఒక్క విలేకరి కి ధన్యవాదములుతెలిపారు . ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు అనుముల శెట్టి సిద్దయ్య. సెక్రెటరీ బచ్చు సందీప్. ట్రెజరర్ బైసాని సుమంత్. వనిత క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి. సెక్రెటరీ తులసి వసుంధర. ట్రెజరర్ ఉరిమి పద్మావతి. ఇంటర్నేషనల్ ప్రోగ్రాం.కో.ఆర్డినేటర్ కుప్పం వెంకట సుబ్బారావు గారు దొంతం శెట్టి జయకుమార్ గారు.చాటకొండు వెంకటసుబ్బయ్య సరస్వతి పథకం ఇంచార్జ్. భార్గవ్ గారు జోనల్ చైర్మన్. మాజీ వాసవి క్లబ్ అధ్యక్షులు. తిరువీధి మురళీకృష్ణ. వాసవి క్లబ్ మాజీ ట్రెజరర్ పెసల సుధాకర్. తదితరులు పాల్గొన్నారు.

## మనిషి ఆలోచనలను నియంత్రించు కోవాలి

### ఆర్ట్ ఆఫ్ మైండ్ కంట్రోల్ పై అవగాహన



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ప్రతి మనిషి తన ఆలోచనలను నియంత్రించుకోవాలని, అనర్థానికి నియంత్రణ లేని మనసు కారణమని వ్యాఖ్యాత హరి అన్నారు. శనివారం ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ఆధ్వర్యంలో ఆర్ట్ ఆఫ్ మైండ్ కంట్రోల్ అంశంపై అవగాహన కల్పించారు. గురువు, తల్లిదండ్రులు చెప్పిన మంచి విషయాలను పాటించినప్పుడే అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, ఏఓ రవికుమార్, స్టూడెంట్ డీన్ వెంకటేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యానిమేటర్ 3లక్షల నిధులు స్వాహా!

### లోను కావాలంటే ముడుపులు చెల్లించాల్సిందే..! – ఆ యానిమేటర్ అంటే అధికారులకు భయమేలా?
### టిడిపి యూనిట్ఇంచార్జ్ మొగల్ చిన్న రహమతుల్లా.

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** మహిళలు తినీ తినక కష్టించి రూపాయ రూపాయ కూడబెట్టుకొని చేసుకున్న పొదుపు డబ్బులను పోరుమామిళ్ల పట్టణంలో యానిమేటర్‌గా పనిచేస్తున్న బీబీచాంద్, దాదాపు 3లక్షల రూపాయలు స్వాహా చేసినను ఆమెపై వెలుగు అధికారులు చర్యలు ఎం దుకు తీసుకోవడంలేదని పోరుమామిళ్ల తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జ్ మొగల్ చిన్న రంతుల్లా మండిపడ్డారు.పోరుమామిళ్ల పట్టణంలోని చితానం దనగర్ లో ఉన్న చామంతి డ్వాక్రాగ్రూ పుసభ్యులు గత20 సంవత్స రాలుగాపొదుపు సభ్యులుగా ఉంటున్నారు. గ్రూపు సభ్యులతో నెలవారీమీటింగ్ లుపెట్టి, పొదుపుకట్టించి, జమలోన్లు లెక్కలు రికార్డులను రాసిసకాలంలో బ్యాంకు లోన్లు ఇప్పించాల్సినబాధ్యత యానిమేటర్లకు ఉందన్నారు. గ్రూపుల్లో ఎక్కుమంది నిరక్షరాస్యత కలిగి ఉండటాన్ని ఆసరాగా చేసుకొనిపొదుపుడబ్బులు దాదాపు 3లక్షల రూపాయలు గుట్టుచప్పుడు కాకుండా స్వాహా చేశారన్నారు. ఆమెపై చర్యలు తీసుకోవాలని గత నాలుగు నెలలుగా ఏపీఎం కు విన్నవించిన చర్యలు తీసుకోలేదన్నారు. స్వాహా చేసిన డబ్బులు కనీసం రికరి చేసే ధైర్యం వారు చేయలేక పోతున్నారన్నారు.గతంలో రంగసముద్రం ఆనిమేటర్ గా పనిచేస్తూ డబ్బులు స్వాహా చేసిన హసీనాపై డబ్బులు రికవరీ చేశారన్నా రు.అదేవిధంగా గతంలో అకౌంటెడ్ గా ఉన్న గురప్ప డబ్బు లు స్వాహా చేశారని పోలీసులు కేసులు పెట్టి ఉద్యోగం నుండి తొల గించారు.మరి ఆమెపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా 2018-19 సంవత్సరంకు వడ్డీ డబ్బులు ప్రభుత్వం వెనక్కి ఇచ్చిందని, అది ఏ రూపం లోగ్రూపు సభ్యులకు చేరిందో ఇంత వరకు ఎవరికితెలియడంలేదన్నారు. జనాల్ని మోసం చేసే వారిని అధికారులు ఎందుకు వెనకేసుకొస్తున్నారని ప్రశ్నించారు.. ఈవిషయంలో సంబందంలేని సిసి పిచ్చయ్య అన్నింటిలో తలదూర్చి, పక్కదా రిపట్టిస్తున్నారని, పిచ్చయ్య 20 సంవత్సరాల నుండి పోరుమామిళ్లలోనే పని చేస్తూ అన్ని క్లస్టర్‌లలో జోక్యం చేసుకుంటున్నారని తెలిపారు. ఇతనిని ఇక్కడి నుండి అధికారులు బదిలీ చేయాలన్నారు. ఏపీఎం వీరాంజనేయులును వివరణ కోరితే ఇదినాకు సంబందంలేదని, మీరు అడిగితే మేము సమాధానం చెప్పాలా, మీరెవ్వరు మాకు అడిగేందుకు అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని తెలిపారు. లోను కావాలంటే ఖచ్చితంగా యానిమేటర్ కు ముడుపులు చెల్లించాల్సిందే అని ఆయన పేర్కొన్నారు. యానిమేటర్ ను మార్చి కొత్త వారిని నియమించి మా సమస్యలు పరిష్కరించాలని, లేనియెడల వెలుగుకార్యాలయం ఎదుట ఆందోళనకు దిగుతామని ఆయన హెచ్చరించారు.



# వాట్సప్ మనమిత్ర సేవలను సద్వినియోగం చేసుకోండి

## ఎంపీడీవో సి. రామకృష్ణ



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వాట్సప్ మనమిత్ర సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన దువ్వూరు తోపాటు గుడిపాడు, అన్నపు శాస్త్రపల్లె సచివాలయాల పరిధిలోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వాట్సాప్ మనమిత్ర సేవల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ వాట్సాప్ నెంబర్ 9552300009 అన్న నెంబరుకు హాయ్ అని సందేశం పంపడం ద్వారా మీకు ప్రభుత్వం నుంచి సమాధానాలు వస్తాయని తెలిపారు. మీకు కావాల్సిన సేవలను ఎంపిక చేసుకోండి వెంటనే మీకు వాట్సాప్‌లో అన్ని ప్రభుత్వ సేవల జాబితా మీకు కనిపిస్తుందని తెలిపారు. వాట్సప్ గవర్నెన్స్ లోని చాట్ బాట్ మీకు ఈ ధృవీకరణ పత్రాలు, రసీదులు లేదా అక్నాలెడ్జ్మెంట్లను, రూపొందించి మీకు అందజేస్తుందని తెలిపారు. సైబర్ నేరగాల పట్ల జాగ్రత్తలు వహించాలని తెలిపారు. అపరిచితుల నుంచి వచ్చే మొబైల్ నెంబర్లకు బదిలీ ఇవ్వకండి అని తెలిపారు. అలాగే సచివాలయాలలోని రికార్డులను పరిశీలించి, సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని, సచివాలయానికి వచ్చిన వారికి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని తెలిపారు. సచివాలయ సిబ్బందికి పలు సూచనలు సలహాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, నరసింహులు, సంపత్,, జియం ఎస్.కె. శ్రీ రూప, విలేజ్ ఆర్టికల్చర్ అధికారి మాధవి లత, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన సదస్సు



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా కోర్టు ఆవరణంలో గల న్యాయ సేవ సదన్ నందు బాలల న్యాయం మరియు పిల్లల రక్షణ చట్టాల అమలులో సమస్యలు మరియు సవాళ్లు మొదలగు అంశాలపై సీనియర్ సివిల్ జడ్జ్ బాబా ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా అధికారులతో జిల్లా స్థాయి సమావేశము" నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "బాలల న్యాయం మరియు పిల్లల రక్షణ చట్టాల అమలులో సమస్యలు మరియు సవాళ్లు" మొదలగు అంశాలపై జిల్లా అధికారులతో చర్చించడం జరిగినది. జేజేబి చట్టము 2015, ఫోక్సో చట్టం 2012, పిసిఎంఏ 2006, బాల కార్మిక (నిషేధ మరియు నియంత్రణ) చట్టము 1986, పిసి మరియు పిఎన్డిటి చట్టము 1994, ఆర్టీఈ 2009, హెచ్ ఏ ఎం ఏ చట్టము 1956, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ వికాస చట్టం 1977, ఎంటిపి చట్టము 2021, అంగీకారాలు ఉన్న వ్యక్తుల హక్కుల చట్టం 2016 మొదలగు చట్టాల అమలులో సమస్యలు మరియు సవాళ్లు మొదలు అంశాలపై చర్చించడం జరిగింది, బాల్య వివాహాలు, గర్భధారణ, పిల్లల ఆరోగ్యం విద్య పునరావాసం, ప్రభుత్వ పథకాలు, దూరప్రాంతాల పిల్లల సదులయాలు మొదలగంశాలపై చర్చించడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, దివ్యాంగజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14456 మొదలగు అంశాలపై ప్రస్తావించడం జరిగింది, ఈ కార్యక్రమంలో శ్రీమతి కె.భార్గవి, ఫస్ట్ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కడప కం ప్రిన్సిపల్ మెజిస్ట్రేట్ జ్యువెలర్స్ బోర్డ్, కడప, కడప జిల్లా డిస్టిక్ రెవెన్యూ అధికారి, కడప జిల్లా అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్, అన్నమయ్య జిల్లా అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్, డిస్టిక్ ప్రోగ్రాం మేనేజర్ డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీస్, కడప, జాయింట్ డైరెక్టర్ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కడప, కడప అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్, అసిస్టెంట్ డైరెక్టర్ దృష్టికి ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ వైఎస్ఆర్ కడప జిల్లా, అన్నమయ్య జిల్లా ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్, వైఎస్ఆర్ కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సర్వ శిక్ష అభియాన్ అధికారులు, వైఎస్ఆర్ కడప జిల్లా, అన్నమయ్య జిల్లా డిస్టిక్ చైన్ ప్రొటెక్షన్ అధికారులు, చైర్మన్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వైఎస్ఆర్ అన్నమయ్య జిల్లా మరియు జిల్లా జేజేబి మెంబర్స్, డిస్టిక్ ప్రొఫెషన్ ఆఫీసర్, వైఎస్ఆర్ కడప జిల్లా, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కడప, చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం కడప మొదలగు వారు పాల్గొన్నారు.

# సమస్యల్లో వై.వి.యూ. విద్యార్థులు : పరిష్కార వైఫల్యంలో అధికారులు

## అధికారుల తీరుపై నిరసన తెలిపిన విద్యార్థులు



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** యోగివేమన విశ్వవిద్యాలయంలో పలు సమస్యలపై ఆర్.ఎస్.ఎఫ్,, టి.ఎన్.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ ప్రధాన గేటు వద్ద విద్యార్థులు నిరసన తెలిపారు. విశ్వవిద్యాలయం సమస్యలకు నిలయంగా మారిందని అనేక దఫాలుగా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు.. ఒక హాస్టల్ విద్యార్థిని సంవత్సరకాలం వసతి గృహానికి వెళ్లకపోతే మెస్ ఫీజు ఎలా కడతారని ప్రశ్నించారు. విద్యార్థులు అనారోగ్యం తోను మరే ఇతర కారణాలతో ఒక్కరోజు సెలవు పెడితే మూడు రోజులు హాస్టల్ కి సెలవు పెట్టాలన్న అధికారులు విద్యార్థులకు మందులు తెప్పించక పోవడం తో ఎంతోమంది విద్యార్థులు తమ సొంత ఖర్చులతో కడపకు వెళ్లి చికిత్స చేయించుకోవడం జరుగుతుందని ,,విష సర్పాలు వసతి గృహాల్లో స్వైర విహారం చేస్తున్నాయని, కనీసం ప్రథమ చికిత్స చేయడానికి కూడా మందులు లేకపోవడంతో రిమ్స్ కు వెళ్లే పరిస్థితి దాపురించిందని ముఖ్యంగా విద్యుత్ సమస్య, నీటి సమస్య పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే వసతి గృహాల్లో భోజన పదార్థాలు నాణ్యత,, వైఫై సదుపాయం మెరుగుపరచాలని, ఈ సమస్యలన్నిటిని గతంలో పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లామని అయినా పరిష్కారం కాకపోవడంతో తరగతులు బహిష్కరించి నిరసన తెలపాల్సిన అవసరం వచ్చిందని తెలిపారు. విషయం తెలుసుకున్న వైవియూ రిజిస్ట్రార్ పద్మ, ప్రిన్సిపల్ శ్రీనివాసులు విద్యార్థుల వద్దకు చేరుకుని సమస్యల పత్రం స్వీకరించి పది రోజులలో సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఆందోళనకు సంఘీభావంగా ఆర్ఎస్ఎస్ అధ్యక్షుడు డి. ఓబులేష్ యాదవ్ సంఘీభావం ప్రకటించారు. ఈ విషయంపై వైస్ ఛాన్సలర్ అల్లం శ్రీనివాసరావును వివరణ కోరగా యూనివర్సిటీలో అక్కడక్కడా సమస్యలు ఉండటం సహజమని ఈ విషయాన్ని వారు గత పది రోజుల నుండి మా దృష్టికి తీసుకురావడం మేము విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని విద్యార్థి సంఘాలకు చెప్పామని కానీ, వారు తొందరపడి ఈ ఆందోళనలు చేయటం జరిగిందని రక్తం ఉరక లెత్తుతున్న వయసు కాబట్టి ఇది సహజమే ననీ,, ఏది ఏమైనా వారి సమస్యల పట్ల స్పందిస్తూ వారి డిమాండ్లను ఉన్నతాధికారులకు తెలిపి పరిష్కరిస్తామని చెప్పారు.

# ఘనంగా సంపూర్ణ అభియాన్ సత్కార కార్యక్రమం

## పలు స్టాల్స్‌ను సందర్శించిన ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ :** మాధవి కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన సంపూర్ణ అభియాన్ సత్కార కార్యక్రమంలో కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి,జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా వారు ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను ప్రారంభించి, వాటిని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులను జిల్లా కలెక్టర్ గౌరవ మెడల్స్‌తో సత్కరించి, అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి కూడా అధికారుల సేవలను ప్రశంసిస్తూ, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలకొండ గంగాధర్ బహుముఖ ప్రజ్ఞాశాలి

## డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న చరిత్ర అధ్యాపకుడు డా.బాలకొండ గంగాధర్ బహుముఖ ప్రజ్ఞాశాలి అని డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని గురుపూజోత్సవం నిర్వహించారు. ఆఫీసర్ క్లబ్ లో బాలకొండ గంగాధర్ ని ఆయన ఘనంగా సన్మానించారు. చరిత్ర అధ్యాపకుడే కాకుండా రచయిత, సామాజిక సేవా కార్యకర్త, క్రీడాకారుడు, పర్యాటక రంగ రచయితగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరచి, బహుముఖ ప్రజ్ఞాశాలిగా ప్రసిద్ధి చెందారని డిఆర్ఓ కొనియాడారు. అలాగే ఇలాంటి వేడుకలు ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తుందని ఆర్డీఓ జాన్ ఇర్విన్ ప్రశంసించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ బాలకొండ గంగాధర్ గత కొన్ని దశాబ్దాల నుంచి అనేక కార్యక్రమాల్లో శ్రద్ధ చూపడంతో రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందని, 2013 లో బెస్ట్ టీచర్, 2024 పర్యాటక రంగంలో రాష్ట్రస్థాయి అవార్డు దక్కిందన్నారు.

# మల్హోత్రాను సన్మానించిన తుంగా రమణయ్య



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** మైదుకూరు నియోజకవర్గం జనసేన ఇంచార్జి పందీటి మల్హోత్రా ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ డైరెక్టర్‌గా ఎంపిక అయినందువలన కడప జిల్లా జనసేన నాయకుడు తుంగా రమణయ్య శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. మల్హోత్రాకు పూల బుకే అందజేసి శాలువాతో సత్కరించి శుభాభినందనలు తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత జిల్లా అధ్యక్షుడు పంద్రా రంజిత్,పోలదాసు నాగరాజు,తిరుమల శెట్టి సిద్ధార్థ, తుంగా శీను తదితరులు పాల్గొని శుభాభినందనలు తెలిపారు.

# వాట్సాప్ గవర్నెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## డివిజనల్ అభివృద్ధి అధికారి పి.మైథిలి



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** మన మిత్ర-ప్రజల చేతిలో ప్రభుత్వం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న వాట్సప్ గవర్నెన్స్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డివిజనల్ అభివృద్ధి అధికారి పి.మైథిలి అన్నారు.మండలంలోని రెండవ సచివాలయం పరిధిలోని ఇంటింటికి వెళ్లి మన మిత్ర-ప్రజల చేతిలో ప్రభుత్వం పై ప్రజలకు అవగాహనా కల్పించారు.ఈ సందర్భంగా ఆమె ప్రజలతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల కోసం అందుబాటులోకి తీసుకువచ్చిన వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండడం ద్వారా ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవచ్చన్నారు.ఇంటి నుంచే ప్రభుత్వ సేవలు పొందవచ్చన్నారు.అంతేకాకుండా సంక్షేమ పథకాలు సక్రమంగా సద్వినియోగం చేసుకోవచ్చన్నారు.ప్రతి ఒక్కరూ సెల్ఫోన్ యాప్ లపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నూతన పథకాలు ప్రవేశ పెట్టినప్పుడు వాటి సమాచారాన్ని మీకు అధికారులు చేర వేస్తున్నారా లేదా అని ప్రజలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం మండల పరిషత్ కార్యాలయం లో 2021 నుంచి 2024 వరకు నాలుగేళ్లపాటు మండలానికి కేటాయించిన సాధారణ నిధులు,15వ ఆర్థిక సంఘం నిధులు ఏ మేరకు మండలానికి ప్రభుత్వం కేటాయించింది ఏ పనులు చేపట్టారు ఎంత ఖర్చు చేశారు ఎంత నిధులు మిగులు ఉన్నాయో వంటి పలు రికార్డులను సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు, పరిపాలన అధికారి గంగాదేవి పాల్గొన్నారు.

## చంద్రగ్రహణ వేళ పొలతల దేవస్థానం మూసివేత

ఈ.వో. కృష్ణ నాయక్ వెల్లడి



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** పెండ్లిమర్రి మండలం గంగనపల్లి పంచాయతీలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పొలతలలో చంద్రగ్రహణం సందర్భంగా ఆదివారం సాయంకాలం నాలుగు గంటలకు ఆలయం మూసి వేయబడునని తిరిగి సోమవారం ఉదయం తెల్లవారుజామున 5 గంటలకు ఆలయం తెరిచి పుణ్యాహవచనం, సంప్రోక్షణ చేసి, స్వామి వారి అభిషేకం అనంతరం సర్వదర్శనానికి అనుమతించ బడునని అలాగే గ్రహణ సమయంలో కుంభ రాశిలో శతభిషేకం పూర్వాభాద్ర నక్షత్రాలలో సంభవించును. కావున వీరు గ్రహణం అనంతరం చంద్రగ్రహణం శాంతి చేసుకోవాలని, వీరు గ్రహణాన్ని చూడకూడదని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కృష్ణ నాయక్ సూచించారు.

## ఘన జీవామృతం ఘనమైన ఎరువు




**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని ఆక్కులగారి పల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎం.టి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రైతు రజిని రబీ పంటకు ముందస్తుగా ఏ గ్రేడ్, ఏటీయమ్ మోడల్ వేయడానికి ఘనజీవామృతం తయారి చేయడం జరిగిందన్నారు.తయారుచేసిన విధానం 200 కిలోల పేడను తీసుకుని 10 లీటర్ల మూత్రం, గుప్పెడు పుట్ట మట్టి, వేరు వేరుగా బకెట్లు లోనికి తీసుకుని మూత్రములో కలుపుకొని పేడపైన చల్లుకోవడం జరిగింది అవి అన్నీ కూడా బాగా కలిసేలా చేసుకుని నీడన ముద్దుల లాగ చేసి ఆరబెట్టుకోవడం జరిగింది. ఇది వారానికి గణ జీవామృతం తయారవుతుంది. పంట పెట్టే ముందుగా వాటిని వేసుకుని విత్తనం కానీ నారు పెట్టుకోవచ్చు పంటకు కావాల్సిన అన్ని రకాల పోషకాలు అందుతాయని అయన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ జయనాయక్, ఐసిఆర్‌పి యశోద, వివోఏ సరస్వతి, రైతులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో అవకతవకలను అరికట్టి బాధ్యులను అరెస్టు చేయాలి : డివైఎఫ్‌ఐ




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ సి ఎం డయాసిస్ ఎయిడెడ్ స్కూల్లో పోస్టుల భర్తీలో అనేక అవకతవకలు ఉన్నాయని ఉద్యోగం ఒకచోట సంపాదించి మరోచోట ఉద్యోగం చేస్తున్నారని ఇది విద్యాశాఖ అధికారుల సహకారంతోనే జరుగుతుందని అన్నారు. అలాగే విద్యార్థులు లేరని మూతపడినటువంటి స్కూళ్లలో మళ్లీ అదే స్కూల్లో పేరుతో ఉద్యోగం సంపాదించి వేరేచోట ఉద్యోగం చేయడం నిదర్శనం అన్నారు. ఇంత స్థాయిలో అవకతవకలు జరిగిన అధికారులు పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. విద్యా శాఖకు ముడుపులందరి అందాయి కాబట్టే వీరి పోస్టుల భర్తీలో సహకారం అందించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి ఉద్యోగం అక్రమ మార్గం సంపాదించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఉద్యోగం నుంచి తొలగించాలని అవినీతి అక్రమాలకు సహకరిస్తున్నటువంటి విద్యాశాఖ అధికారులకు చర్యలు తీసుకోవాలని సంబంధిత ఆర్ సి ఎం యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం సందర్శించిన వైద్య సిబ్బంది



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పుల్లారెడ్డిపేట నందు గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం కేజీబీవీని ఫీవర్ లార్వా సర్వే లో భాగంగా హెల్త్ టీం శనివారం సందర్శించడమైనది. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది విద్యాలయం వెలుపల మరియు లోపల నీటి నిలవలను, చెత్తాచెదారాలను, పిల్లలు పడుకొనే గదులను, వంట చేయు గదిని, స్నానాల గదులను బాతు రూములను, నీటి సరపరాను, త్రాగు నీటిని, కిటికీలకు మెస్సులను, నీరు నిలబడు ప్రదేశాలను, క్షుణంగా పరిశీలించడం జరిగినది.అన్ని ప్రదేశాలయందు చక్కని పరిశుభ్రతలను. పాటించడములో విద్యాలయ సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవడంతో సంతృప్తి వ్యక్తం చేయడమైనది ఈ సందర్భంగా ఆరోగ్య సహాయకారి జనార్ధన్ రావు మాట్లాడుతూ విద్యార్థులు నిత్య కృత్యాలు పాటించడంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదని ప్రస్తుతం వర్షాలు వ్యాధుల కాలమని ఏమరపాటు వహిస్తే వ్యాధులు చుట్టుముడతాయని ముఖ్యంగా మనం తాగే నీటి విషయంలో మన చుట్టుపక్కల నీటి నిలువలపై నుంచి పుట్టే దోమలు ద్వారా ప్రాణాంతక మైన వ్యాధులైన వాంతులు బేదులు, కలరా, టైఫాయిడ్, కామెర్లవాదులు, మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, ఫైలేరియా, మెదడు వాపు వ్యాధులు ప్రబలుతాయని అందుకు తగిన జాగ్రత్త వహించాలని ఎప్పుడైనా అనారోగ్య పరిస్థితులు ఏర్పడినప్పుడు అలసత్వాన్ని ప్రదర్శించక వెంటనే సమీప ప్రభుత్వం హాస్పిటలుకువెళ్లి రక్త పరీక్షలు చేపించుకొని తగిన వైద్య సహాయాన్ని పొందవలెనని.. ఇది పూర్తిగా ఉచితమని. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రతను పాటించినట్లయితే మన ఆరోగ్యం కాపాడుకున్న వారమౌతామని తెలపడమైనది. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ మల్లేశ్వరి,సి హెచ్ ఓ శ్రావణి, ఏఎన్ఎం మాధవిలత, ఆశ కార్యకర్త పద్మావతి పాల్గొన్నారు.

## శ్రీచైతన్యలో ధ్యాన ప్రాముఖ్యతపై అవగాహన

కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ధ్యానం చేయడం ద్వారా లభించే ప్రతిఫలం,ప్రాముఖ్యతలపై అవగాహన కల్పించినట్లు కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి అన్నారు. శనివారం పాఠశాల ఆవరణలో కడప పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ మాస్టర్లు ధ్యానం పట్ల అవగాహన కల్పించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విధ్యార్థులు ఎదుర్కొంటున్న ఒత్తిడిని ధ్యానంతో అధిగమించ వచ్చన్నారు. అలాగే కరెస్పాండెంట్ మాటాడుతూ ధ్యానం చేయడం ద్వారా చదువులోనే కాకుండా జీవితంలో కూడా విజయాన్ని సొంతం చేసుకోవచ్చన్నారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు విధ్యార్థుల సమగ్రాభివృద్ధికి దోహద పడుతాయన్నారు. పిరమిడ్ బృందం మాస్టర్లు సంజీవ్, బాలశివప్రసాద్, రాము, వంశిరెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పౌర్ణమి సంపూర్ణ చంద్రగ్రహణం

**లింగాల మేజర్‌న్యూస్:** ఆదివారం రాత్రి సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడనున్నదని ప్రముఖ పురోహితుడు, పంచాంగ నిపుణులు శ్రీ రామ్‌కుమార్ శర్మ మాట్లాడుతూ ఈ గ్రహణం భారతదేశమంతటా స్పష్టంగా కనిపించనుంది. గ్రహణం రాత్రి 9:50 గంటలకు ప్రారంభమై, మరుసటి రోజు ఉదయం 1:30 గంటలకు ముగుస్తుందని తెలిపారు. ఇది రాహు గ్రహ సంపూర్ణ చంద్రగ్రహణమని వివరించారు. ఈ గ్రహణం శతభిషా, పూర్వాభాద్ర నక్షత్ర జాతకులు, కుంభరాశివారికి ప్రతికూలంగా ఉంటుందని చెప్పారు. గర్భిణీ స్త్రీలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాల్సి ఉందని, గ్రహణ సమయానికి కనీసం మూడు గంటల ముందు నుంచి ఆహారం తీసుకోకూడదని సూచించారు. సాయంత్రం 6:40 నిమిషాల లోపు భోజనాధి కార్యక్రమాలు పూర్తి చేయాలని, దేవాలయాలు సాయంత్రం 6 గంటలకు మూత వేయాలని ఆయన పేర్కొన్నారు.

## 8వ తేదీన జరుగు బహిరంగ సభను జయప్రదం చేయండి



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** ఈ నెల 8వ తేదీన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగు భారీ రైతు, వ్యవసాయ కార్మికుల ప్రదర్శన, బహిరంగ సభ కార్యక్రమాన్ని జిల్లాలోని వ్యవసాయ కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జి.శివకుమార్ పిలుపు నిచ్చారు.శనివారం మైదుకూరులో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బహిరంగ సభ కరపత్రాలను విడుదల చేశారు, ఈ సందర్భంగ ప్రజాసంఘాలనాయకులు షరీఫ్, గురయ్యలతో కలిసి వారు మాట్లాడుతు 8వతే ది సోమవారం ఉదయం 10గం లకు కడప కొత్త బస్టాండ్ దగ్గరలోని అంబేద్కర్ విగ్రహం నుండి పాత బస్టాండ్ లోని పూలే విగ్రహం వరకు రైతులు వ్యవసాయ కూలీలతో కలిసి భారీ ప్రదర్శన నిర్వహించి అనంతం అక్కడ బహిరంగ సభ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కడప జిల్లా చరిత్రలో మొట్టమొదటిసారి వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో రైతులు,వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున ఈ బహిరంగసభలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవి,మేరీ, బిబి, సునీత తదితరులు పాల్గొన్నారు.

## కోటిరెడ్డి కళాశాలలో మెరిట్ అవార్డుల ప్రధానోత్సవం




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** స్థానిక ఎస్‌కేఆం, ఎస్‌కేఆర్ మహిళా డిగ్రీ కళాశాల (కోటిరెడ్డి కళాశాల) లో చదివిన విద్యార్థినులకు ఆగస్టు 15న మెరిట్ అవార్డుల ప్రధానోత్సవం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా చేయడం జరిగింది కానీ విద్యార్థినులు వారి పరీక్షల కారణంగా రానివారికి నేడు అవార్డులు మరియు ప్రశంసా పత్రము కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వేమల సలీం భాష గారి చేతుల మీదుగా విద్యార్థినులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి జెడ్ సి గ్రూపుకు చెందిన అర్షియా కనం కు ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బోటనీ హెడ్ డాక్టర్ పి సుబ్రహ్మణ్యం జువాలజీ హెడ్ సచిదేవి కెమిస్ట్రీ లెక్చరర్ అడ్మిషన్ అడ్మిషన్ కోఆర్డినేటర్ ఆనంద కుమార్ రెడ్డి ఉర్దూ హెడ్ షాజియా బేగం బాటనీ అధ్యాపకురాలు అనురాధ పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ గారు మాట్లాడుతూ ఈ కళాశాలలోనే కాకుండా మీరు చదివిన చదవబోయే ప్రతి చోటా కూడా మంచి మార్కులతో టాపర్గా నిలబడి మన కళాశాలకు మంచి పేరు తీసుకుని రావాలని మీరు కూడా మంచి స్థాయిలో ఉద్యోగ అవకాశాలు పొందాలని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోటనీ హెడ్ డాక్టర్ పి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆసియా క్లాసులో చాలా చురుకుగా మరియు అన్ని కార్యక్రమాలలో పాల్గొంటూ విద్యార్థినులలో ముందు ఉండేదని తెలిపారు.

## నేడు చంద్రగ్రహణం కారణంగా గంగమ్మ ఆలయం తాత్కాలికంగా మూసివేత



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ :** నేడు సంభవించే చంద్రగ్రహణం నేపథ్యంలో చింతకొమ్మదిన్నె మండలం కొత్తపేట గ్రామంలోని ప్రసిద్ధి గాంచిన శ్రీ గంగమ్మ దేవత ఆలయం తాత్కాలికంగా మూసివేయబడుతోంది. అలయ కార్యనిర్వహణాధికారి ఎం. కృష్ణ నాయక్ ప్రకటన ప్రకారం, ఆలయం సాయంత్రం 4 గంటల నుండి మూసివేసి, సోమవారం తెల్లవారుజామున 5 గంటలకు తిరిగి తెరుస్తారు. ఆలయం తెరిచిన అనంతరం సంప్రదాయ పద్ధతుల్లో సంప్రోక్షణ, పుణ్యాహవాచనం, శుద్ధి కార్యక్రమాలు, స్వామివారి అభిషేకం నిర్వహించి భక్తుల దర్శనార్థం ఆలయం తెరవబడుతుంది.

**గ్రహణ సమయంలో జాగ్రత్తలు సూచించిన అర్చకులు**

ఈ చంద్రగ్రహణం కుంభరాశిలో, శతాభిషేకం, పూర్వాభాద్ర నక్షత్రాలలో సంభవించనున్నందున, ఈ రాశి, నక్షత్రాలలో జన్మించినవారు గ్రహణాన్ని చూడకూడదని మరియు గ్రహణం అనంతరం శాంతి కార్యక్రమాలు నిర్వహించుకోవాలని ఆలయ అర్చకులు పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

# స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహా స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు



**బద్వేల్ మేజర్‌న్యూస్:** బద్వేల్ నియోజకవర్గం వల్లేరవారి పల్లె గ్రామం లో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు భాద్రపదమాసం ప్రారంభంతో రెండవ శనివారం సందర్భంగా వైభవంగా అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది, తదుపరి స్వామి అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు,తదుపరి వచ్చిన భక్తులు మాట్లాడుతూ పెంచలయ్య స్వామి గారు నాడి పట్టుకొని మాకు ఉన్న అనారోగ్య సమస్యలను కనుకొని తగిన జాగ్రత్తలు,సూచనలు తెలుపుతారు,అదే విధముగా మాకు ధైర్యం ఇస్తూ మా సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేసి మాకు పరిష్కారాలు కూడా తెలిపి మా సమస్యలకు త్వరగా తీరడానికి తగిన పూజలు తెలిపి నిత్యం మాకు అందుబాటులో ఉంటారు అని తెలిపారు,తదుపరి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు, అన్నదాన కైంకర్యం నిర్వహించినవారు స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# వాలంటరీల విధులను ఉద్యోగులకు కేటాయించడం న్యాయమా



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** వాలంటీర్లు చేయాల్సిన విధులను ఉద్యోగులకు కేటాయించడం న్యాయమా అని గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక జిల్లా జేఏసీ కన్వీనర్ మస్తాన్ కో కన్వీనర్ నాగార్జున పొద్దుటూరు పట్టణ జేఏసీ జనరల్ సెక్రటరీ శేఖర్ రెడ్డి తెలిపారు. శనివారం వారు ఐక్యవేదిక పిలుపుమేరకు మనమిత్రా సేవలు బహిష్కరించి మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలంటరీల చేత చేయించవలసిన విధులను ఉద్యోగులకు కేటాయించడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించకుండా వారి ఆత్మగౌరవాన్ని తగ్గించే చర్యలు సరైన నిర్ణయం కాదని అన్నారు. గ్రామ వార్డు సచివాలయ శాఖ రద్దుచేసి మాతృశాఖలో విలీనం చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో 50 ఇళ్లకు ఒక వాలంటరీ పని చేసి ఉంటే ఇప్పుడు ఒక్కొక్క ఉద్యోగికి 150 ఇల్లు కేటాయించి ఒత్తిడి పెంచడం ఎంత వరకు సభ అని ప్రశ్నించారు ఇంతవరకు ప్రమోషన్లు గానీ నేషనల్ ఇంక్రిమెంట్లు గానీ ఇవ్వకుండా ఉద్యోగులను మానసిక వేదనకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు. ఎంపీడీవో కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ బాలన్నకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు ఓంకారం రవీనా రఫీ గగనకుమార్ రెడ్డి హుస్సేన్ పీర్ విజయలక్ష్మి సునీత ప్రభంజన్ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# రైతుల్లో ఆందోళన వద్దు!

## అందుబాటులో 23,374 మెట్రిక్ టన్నుల ఎరువులు

## రైతు సేవ కేంద్రాలకు 370 మెట్రిక్ టన్నులు సరఫరా

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఖరీఫ్ 2025 కు సంబంధించి 69,653 మెట్రిక్ టన్నులు అవసరం కాగ ఇప్పటి వరకు 23885.07 మెట్రిక్ టన్నులు సరఫరా చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ శాఖ జేడీ చంద్ర నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకా 23374.6 మెట్రిక్ టన్నుల ఎరువులు జిల్లాలో అందుబాటులో ఉన్నాయి. ఇందులో యూరియా 1796.21 మెట్రిక్ టన్నులు, డి.ఏ.పి 3688.7 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ లు 13982.68 మెట్రిక్ టన్నులు, యం.ఓ.పి. 1964.2 మెట్రిక్ టన్నులు, యస్ యస్ పి 1942.79 మెట్రిక్ టన్నులు ఉన్నాయని ఆయన తెలిపారు. బఫ్ఫర్ లో 450 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నందున అందులో 370 మెట్రిక్ టన్నులు శనివారం రైతు సేవ కేంద్రాలకు సరఫరా జరిగిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా కల్లెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగినది. నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. అందులో భాగంగా అన్ని జిల్లాలకు సరిపడా యూరియా సరఫరా అవుతుందని రైతులు ఆందోళన చెందనవసరం లేదని తెలిపారు. అంతేకాకుండా ఈ నెల 7న ఆదివారం జిల్లాకు 996 మెట్రిక్ టన్నుల యూరియా రాబోతున్నది. కనుక రైతు సోదరులు ఎవ్వరు ఆందోళన చెందవలసిన అవసరం లేదు అని జేడీ చంద్ర నాయక్ స్పష్టం చేశారు.

# సచివాలయ ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలతో నిరసన

## మున్సిపల్ కమిషనర్ శేషఫణికి వినతి



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** మున్సిపల్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న సచివాలయ ఉద్యోగులందరూ వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర సచివాలయ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన బాట పట్టారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ శేష ఫణి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం విధి నిర్వహణ పేరిట రకరకాల పనులు అప్పగిస్తుందని తీవ్రంగా వ్యతిరేకించారు. సచివాలయ ఉద్యోగులకు వాలంటీర్ల విధులను కేటాయించరాదని అన్నారు. సచివాలయ ఉద్యోగుల ఆత్మగౌరవం కాపాడాలన్నారు. సచివాలయ ఉద్యోగుల సచివాలయ ఉద్యోగుల పరిధిలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం సేవలకు సంబంధించి అవగాహన కల్పించాలని చెప్పడం జరిగిందనీ అన్నారు. ఐదు మంది వాలంటీర్లు చేసే పనిని ఒక సచివాలయ ఉద్యోగులతో పని చేస్తున్నారని వారు మండిపడ్డారు. దీంతో విసిగి వేస్తారిన ఉద్యోగులు ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుపడుతూ ఉద్యమ బాట పటా మని అన్నారు. ఉద్యోగుల సమస్యల నుండి విముక్తి చేసి వారి ఉద్యోగ భద్రతతో పాటు అదనపు విధులను తొలగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అభివృద్ధికి,రైతులకు అండగా నిలుస్తున్న సహకార బ్యాంక్

## ఎమ్మెల్యే చొరవతో రైతులకు దీర్ఘకాలిక రుణాలు మంజూరు - సొసైటీ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డి



**వల్లూరు మేజర్‌న్యూస్ :** వ్యవసాయ రంగానికి ఆర్థికంగా అండగా ఉండే ఉద్దేశంతో పనిచేస్తున్న వల్లూరు వ్యవసాయ ప్రాథమిక పరపతి సహకార సంఘం (సొసైటీ) ఆధ్వర్యంలో, శనివారం రూ. 90 లక్షల దీర్ఘకాలిక రుణాలను 13 మంది రైతులకు చెక్కుల రూపంలో పంపిణీ చేశారు, ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైతులను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు, గతంలో నిలిచిపోయిన దీర్ఘకాలిక రుణాలను మళ్లీ ప్రారంభించాం అన్నారు, రైతుల అభివృద్ధి, వ్యవసాయ పురోగతే మాకు ముఖ్యమైనది అని తెలిపారు, ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మార్గదర్శకత్వంలో అన్నదాతలకు అవసరమైన విధంగా రుణాలు అందించేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు, రైతులు ఈ రుణాలను వ్యవసాయంలో వినియోగించుకుని తాము స్వయం సమృద్ధి సాధించాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో వల్లూరు సొసైటీ డైరెక్టర్ శివారెడ్డి, బ్యాంకు సూపర్వైజర్ రామచంద్రయ్య, సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు..

# స్మార్ట్ కిచెన్ పనులు పూర్తి చేయండి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి - పీ4 భాగస్వామ్యం తో స్మార్ట్ కిచెన్ మెటీరియల్



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** మండలాల స్మార్ట్ కిచెన్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లాలోనీ మండలాల్లో స్మార్ట్ కిచెన్‌ల నిర్మాణాల అంచనాలు, టెండర్లు, మెటీరియల్ సంబంధిత అంశాలపై వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీసీ ద్వారా నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే కడప, సి కె దీన్నే, జమ్మలమడుగు మూడు మండలాల్లో స్మార్ట్ కిచెన్ లను విజయవంతంగా ప్రారంభించి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందచేస్తున్నామని తెలిపారు. మిగిలిన 33 మండలాలలో వివిధ స్కూళ్లలో స్మార్ట్ కిచెన్ల నిర్మాణాలకు సంబంధించి టెండర్లు పిలిచి రానున్న మూడు నెలల్లో పూర్తి చేసే విధంగా అధికారులు ప్లాన్ అఫ్ యాక్షన్ తయారు చేయాలని ఆదేశించారు. ప్రతి స్మార్ట్ కిచెన్ 1200 చదరపు అడుగులలో నిర్మాణాలు చేపట్టాలన్నారు అలాగే స్మార్ట్ కిచెన్ కు సంబంధించిన మెటీరియల్ ఆయా మండలాలలో విజయవంతమైన వ్యక్తులను గుర్తించి పి4 భాగస్వామ్యంతో అందించే విధంగా కృషి చేయాలన్నారు. బద్వేల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఇప్పటికే పి4 భాగస్వామ్లను గుర్తించామని అదే విధంగా మిగిలిన మండలాలు త్వరితగతన గుర్తించాలన్నారు. స్మార్ట్ కిచెన్‌లకు అవసరమైన ప్రకృతి వ్యవసాయ కూరగాయలు, ఆకుకూరలు అందజేయడానికి స్వ యం సహాయక గ్రూపులను భాగ స్వామ్యం చేయాలన్నారు. అలాగే స్మార్ట్ కిచెన్ పరిధిలోని పాఠశాలలకు ఆహార పదార్థాలను సరఫరా చేయడానికి ఏజెన్సీల ద్వారా వాహనాలను గుర్తించాలన్నారు. ప్రతి స్మార్ట్ కిచెన్ కు కిచెన్ మేనేజర్ నియమించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ డిఎం జోయల్ విజయ్ కుమార్, డీఆర్డీఏ పీడీ రాజ్యలక్ష్మి, డిఇఓ శంషుద్దీన్,డ్వామా పిడి ఆదిశేషారెడ్డి, సీపీఓ హజరతయ్యా, పంచాయతీ రాజ్ ఎస్ ఈ మద్దన్న, తదితర అధికారులు పాల్గొన్నారు.

# రక్తదాన చేయడంతో ఆరోగ్య సమస్యలు ఉండవు - రక్తదానంపై అవగాహన



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** రక్తదానం చేయడం వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండవని స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ పి.సుబ్బారావు అన్నారు. శనివారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలనాధికారి రవికుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జె.దీప్తి, అధికారిణి రత్నకుమారి, సత్యనంద రామ, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకున్న వై.వి.యు. ఆచార్యులు



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** వై.వి.యు.కు చెందిన ఆచార్యులు రియాజున్నీసా, కె.ఎస్.వి. కృష్ణారావులు గత శుక్రవారం విజయవాడలో జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకోవటం విశేషం. ఈ సందర్భంగా వారిని యూనివర్సిటీ అధికారులు, సిబ్బంది అభినందించడం జరిగింది,.




## హిప్ రీప్లేస్మెంట్‌కు అత్యధిక సదుపాయాలు

### చెన్నై అపోలో ఆసుపత్రి వైద్య నిపుణులు



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** మోకాలి రీప్లేస్‌మెంట్‌కు సంబంధించి ప్రస్తుతం తమ ఆస్పత్రిలో అందుబాటులో ఉన్న అత్యాదునిక వైద్య సేవలను బాధిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చెన్నై అపోలో ఆస్పత్రి ప్రముఖ వైద్య నిపుణులు తెలిపారు. శనివారం కడప నగరం అర్జున్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్థోపెడిక్ సీనియర్ కన్సెల్టెంట్, రొబొటిక్ మెకాలి రీప్లేస్‌మెంట్ సర్జన్ ప్రముఖ డాక్టర్ మదన్‌మోహన్‌రెడ్డితో కలిసి అసోసియేట్ కన్సెల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ప్రవీణ్, కన్సెల్టెంట్ అనస్తీటిస్ట్ డాక్టర్ శ్రీనివాసన్‌లు మీడియాతో మాట్లాడారు. తమ ఆస్పత్రిలో హిప్ రీప్లేస్‌మెంట్ శస్త్ర చికిత్సలో డైరెక్ట్ యాంటీరియర్ అప్రోచ్ విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఈ ఆధునిక చికిత్స విధానంతో బాధితులకు తక్కువ సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఒకరోజు వ్యవధితో బాధితుడిని నడిపించి డిశ్చార్జ్ చేసి ఇంటికి పంపడం జరుగుతుందని వివరించారు. ఆర్థోపెడిక్ వైద్యానికి సంబంధించి చెన్నై అపోలో హాస్పిటల్‌లో మెరుగైన ఆధునిక సేవలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. మోకాలి మార్పిడి, ఇతర శస్త్ర చికిత్సలను నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో కొనసాగుతాయని వారు వివరించారు. జిల్లా ప్రజలు తమ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని తమ అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, విజయ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకల్లో భూమిరెడ్డి ఉమాదేవి



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల లోని శ్రీకర్ కళ్యాణ్ మండపంలో శనివారం జరిగిన నిశ్చితార్థ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సతీమణి భూ మి రెడ్డి ఉమాదేవి హాజరయ్యా రు. ఈ కార్యక్రమంలో భాగంగా బూచుపల్లి దీక్షిత, పోలు సతీష్ రెడ్డి లు త్వరలో వివాహ వేడుకలు ఘనంగా జరుపుకొని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నిశ్చితార్థ బంధుమిత్రులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాయినింగ్ ఆర్డర్స్ తారుమారు చేసిన జాన్సన్ చెట్టురి పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

### ఆర్జెడి,డిఈఓల అక్రమాలపై విచారణ చేయాలి – కోర్ట్ ఆర్డర్ ను తప్పుదోవ పట్టించిన ఆర్‌సిఎం యాజమాన్యం విద్యాశాఖ అధికారులు

### పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి కార్యాలయం ఎదుట – పిడియస్‌యు, ఏఐఎస్‌బి, పిఎస్‌యు ఆధ్వర్యంలో ఆందోళన

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా ఆర్ సిఎం డయాసిస్ పరిధిలో ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ విషయాల్లో జరిగిన అక్రమాల పై విచారణ జరిపించాలని బాధ్యులైన విద్యాశాఖ అధికారులు,ఆర్ సీఎం యాజమాన్యం జాన్సన్ చెట్టురి పై క్రిమినల్ కేసులు నమోదు కోరతూ శనివారం ప్రాంతీయ సంయుక్త సంచాలకులు పాఠశాల విద్య ఆర్జెడి కార్యాలయం ఎదుట పిడియస్‌యు, ఏఐఎస్‌బి, పియస్‌యు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా అంకన్న, సుబ్బారాయుడు, జయ వర్ధన్‌లు మాట్లాడుతూ 2023–24 గత విద్యా సంవత్సరంలో ఆర్‌సిఎం డయాసిస్ ఆధ్వర్యంలో ఎయిడెడ్ పాఠశాలలో 26 పోస్టులు భర్తీ చేయడానికి కోర్టు నుంచి ఆర్డర్ తెచ్చుకొని రోస్టర్ పద్ధతి ప్రకారం పాటించకుండా వారికి ఇష్టం వచ్చినటువంటి పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసుకొని జిల్లా ట్రెజరీని మోసం చేస్తూ ప్రభుత్వం సొమ్మును జీతంగా తీసుకుంటున్నారని లేని విద్యార్థులని ఉన్నట్లు చూపించి ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించి కోర్టు ఆర్డర్ తెచ్చుకొని ఎయిడెడ్ ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయడం జరిగిందిని, పోస్టులు భర్తీలో అప్పటి, ప్రస్తుతం విద్యాశాఖ అధికారులు అనురాధ, మీనాక్షి,రాజగోపాల్ రెడ్డి, ఆర్జెడి శామ్యూల్ అవినీతి అక్రమాలకు పాల్పడి ఆర్ సిఎం పాఠశాలల యాజమాన్యానికి సహకరించి తప్పుడు పద్ధతుల్లో పోస్టులు భర్తీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని ఆరు మండలాల్లోని విద్యా శాఖ అధికారులు ఇచ్చిన జాయినింగ్ ఆర్డర్ ను పక్కనపెట్టి ఆర్.సి.యం డయాసిస్ వారు ఇచ్చిన జాయినింగ్ ఆర్డర్‌తో జీతాలు చేస్తూ విద్యా వ్యవస్థను తప్పుదోవ పట్టించడం సరైన పద్ధతి కాదని,వారి సర్వీస్ రిజిస్ట్రార్ లను తనిఖీ చేసి సమగ్ర విచారణ చేసి తప్పుడు పద్ధతిలో జీతాలు చేస్తున్న విద్యాశాఖధికారులు పై చర్యలు తీసుకొని విద్యార్థులకు రోస్టర్ ప్రకారం ఏ పాఠశాలలో అయితే జాయినింగ్ ఆర్డర్ ఇచ్చారు ఆ పాఠశాలలో తరగతులు బోధించి విద్యాభివృద్ధికి తోడ్పడే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పాఠశాల విద్యాశాఖ ఏడి విజయ్ కుమార్‌కు వినతి పత్రం ఇచ్చారు.




# ఎన్.ఐ.ఆర్.ఎఫ్. ర్యాంకింగ్ లో వై.వీ.యూకు ఉన్నత స్థానం

### రెండేళ్లుగా 51 నుంచి 100 లోపు ర్యాంకు సుస్థిరం

### న్యాక్ ఉత్తమ గ్రేడ్ కోసం సమష్టి కృషి

### పాత్రికేయుల సమావేశంలో వై.వి.యు. వి.సి. ఆచార్య అల్లం శ్రీనివాసరావు

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** బోధన, పరిశోధన, సేవ అనే దృక్పథంతో ఏర్పాటైన యోగి వేమన విశ్వవిద్యాలయం అనతి కాలంలోనే అత్యున్నత ప్రమాణాలతో పరిశోధనలతో ప్రముఖ విశ్వవిద్యాలయంగా కీర్తిని అందుకుంది. తాజాగా కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ విడుదల చేసిన నేషనల్ ఇన్స్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ ఐ ఆర్ ఎఫ్)– 2025లో యోగి వేమన విశ్వవిద్యాలయానికి 51 నుంచి 100 లోపు ర్యాంకు లభించిందని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు వెల్లడించారు. శనివారం ఆచార్య అల్లం శ్రీనివాసరావు విశ్వవిద్యాలయంలోని తన ఛాంబర్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పరిశోధన అభివృద్ధి, ప్లేస్మెంట్. ఔట్ రీచ్ అండ్ ఇన్ క్లూసివిటీ, పీర్ పర్సెప్షన్ అంశాలను ప్రామాణికంగా తీసుకుని కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ర్యాంకులను విడుదల చేసింది. దేశంలో స్టేట్ పబ్లిక్ యూనివర్సిటీస్ 500 పైన ఉండగా అందులో వై వి యు 51 నుంచి వందలోపు ర్యాంకు దక్కించుకోవడం విశ్వవిద్యాలయ సమష్టి కృషికి నిదర్శనం అని తెలిపారు. 2006లో ఏర్పాటైన వైవియూ పాత విశ్వవిద్యాలయాలైన అనంతపురం జేఎన్టీయూ, ఎస్ కే యు, పద్మావతి విశ్వవిద్యాలయం వంటి వాటి సరసన నిలవడం అభివృద్ధికి నిదర్శనం అన్నారు. వై వి యు పరిశోధనకు పెట్టింది పేరు అని రామన్ ఫెలోషిప్, డాడ్ ఫెలోషిప్ పొందిన అధ్యాపకులు వైవీయూలో పనిచేస్తున్నారని అలానే జర్మనీ యూకే యూఎస్ లలో పరిశోధనలు చేస్తున్నారని తెలిపారు. భారత ప్రభుత్వం తాజాగా' సమస్య పరిష్కార ఆధారిత పరిశోధన'కు ప్రాధాన్యత ఇస్తూ సెంట్రల్ యూనివర్సిటీలు ఐఐటీలు జత కలిసి 'హబ్ స్పోక్ మోడల్' ఏర్పాటు చేశారని అందులో సెంట్రల్ యూనివర్సిటీ ఒకటి అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలో సెవెన్ స్పోక్ యూనివర్సిటీస్ ఎంపిక చేయగా వాటిలో ఒకటి తిరుపతి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ రెండవది వైవియూ కావడం గర్వకారణం అన్నారు. తద్వారా వైవియూలో పరిశోధనకు రూ. 10 కోట్ల నిధులు రానున్నాయన్నారు. ప్రధానమంత్రి ఉచ్చరత్ శిక్ష అభియాన్ (పీఎం ఉష) కింద రూ 20 కోట్లు నిధులు వచ్చాయని వాటిలో రూ10.5 కోట్లతో విద్యాలయానికి అకాడమిక్ భవనం, ఆడిటోరియం నిర్మాణాలకు భూమి పూజ మానవ వనరుల అభివృద్ధి మంత్రి నారా లోకేష్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఏడాదిన్నర లోపు ఈ నిర్మాణాలను పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రీయ ఉచ్ఛరత శిక్ష అభియాన్1,2 స్టేజీలలో అందిన రూ. నాలుగు కోట్లతో అధ్యాపకులు రీసెర్చ్ ప్రాజెక్టులు చేస్తున్నారన్నారు. 2022లో నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ (న్యాక్) ఏ గ్రేడ్ లభించిందని 2027 వ సంవత్సరంలో న్యాక్ ఏ ప్లస్ ప్లస్ గ్రేడ్ సొంతం చేసుకునేందుకు సమష్టి కృషి జరుగుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. నిర్ణీత సమయంలో భారత ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు నివేదికలు పంపిస్తూ మంచి ర్యాంకులు యూనివర్సిటీ సొంతం చేసుకోవడానికి కృషి చేస్తున్న ఐ క్యు ఏసి బృందాన్ని వీసీ అభినందించారు. తాజాగా స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు పొందిన ప్రొఫెసర్ కె ఎస్ వి కృష్ణారావు, ప్రొఫెసర్ రియాజున్నీసాను వీసీ అభినందించారు. విశ్వవిద్యాలయ కుల సచివులు ఆచార్య పి పద్మ మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యాలు ప్లేస్మెంట్ పైన ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ఇంటర్నల్ క్వాలిటీ అసూరెన్స్ సెల్ (ఐక్యూ ఏసీ) సంచాలకులు డాక్టర్ ఎల్ సుబ్రహ్మణ్యం శర్మ మాట్లాడుతూ జాతీయస్థాయిలో 7692 సంస్థలు పోటీ పడగా అందులో వైవియూ రెండేళ్లుగా తన ర్యాంకును సుస్థిరం చేసుకోవడం జరిగిందన్నారు. హబ్ అండ్ స్పోక్ మోడల్ ప్రాజెక్టుల ఎంపిక కోసం ఇస్రో చైర్మన్ రాధాకృష్ణన్ సమక్షంలో ప్రజెంటేషన్ జరిగాయని అందులో వైవియూ పాల్గొని స్పోక్ యూనివర్సిటీ కగా ఎంపిక అయిందన్నారు. 22 ప్రాజెక్టులు పరిశోధన జరుగుతున్నాయని హెల్త్ అండ్ మెడికల్, క్యాన్సర్, డయాబెటిస్, ఫ్యాటీ లివర్ విభాగాలలో వైవియూ పరిశోధనలు సాగిస్తున్నామన్నారు. పీఎం ఉషా సమన్వయకర్త డాక్టర్ టి చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రీయ ఉచ్ఛరత శిక్షా అభియాన్ మొదటి విడతలో ఎంపికైన 78 విద్య సంస్థల్లో కొత్తదైన వైవియూ ఒకటి కావడం గొప్ప విషయం అన్నారు. ఆ నిధులు ఖర్చు చేయడంతో పీఎం ఉషా ద్వారా రూ. 20 కోట్లు నిధులు వచ్చాయన్నారు. అందులో 9.5 కోట్లతో రెస్ట్ రూమ్, పరిశోధన అభివృద్ధి కోసం నిధులు ఖర్చు చేయుచున్నామన్నారు. విశ్వవిద్యాలయంలో 52 మంది అధ్యాపకులకు ప్రాజెక్టులు ఉన్నాయని తెలిపారు. 2027 నాటికి 100 ప్రాజెక్టులతో న్యాక్ ఏ ప్లస్ ప్లస్ గ్రేడ్ కోసం పోటీ పడతామని వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయానికి ఎన్ ఐ ఆర్ ఎఫ్ ఉత్తమ ర్యాంక్ రావడం పట్ల విశ్వవిద్యాలయ పీజీ కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ టీ శ్రీనివాస్, ప్రొద్దుటూరు వై వి యు డాక్టర్ వైయస్సార్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జయ రామిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.పలు సమస్యలను విలేకరులు విసి దృష్టికి తీసుకురాగా వాటికి ఆయన సమాధానాలు ఇచ్చారు. అందులో విశ్వవిద్యాలయ ఆసుపత్రి నిర్మాణం త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు వైద్యపరంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. కాన్వకేషన్ కూడా రాష్ట్ర గవర్నర్ కార్యాలయం నుంచి లేక అందగానే నిర్వహిస్తామని తెలిపారు. అకాడమిక్కన్సల్టెంట్ ల 110 జీవో అమలు విషయమై ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ అభిప్రాయం మేరకు చర్యలు తీసుకుంటామని విలేఖరులు అడిగిన ప్రశ్నలకు వీసీ సమాధానం ఇచ్చారు. ఈ సమావేశంలో ఐక్యుఏసి అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ సుభోస్ చంద్ర, సభ్యులు డాక్టర్ దాక్షాయని, డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు, ప్రజా సంబంధాల విభాగం సంచాలకులు డాక్టర్ పి. సరిత, డాక్టర్ కె. శ్రీనివాసరావు, డాక్టర్ టి.సురేష్ బాబు పాల్గొన్నారు.



## అచ్చవెల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు



**పులివెందుల, మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అచ్చవెల్లిలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు అంగడి నాగేంద్ర, నాగరాజు నాయక్ సౌజన్యముతో ప్రధానోపాధ్యాయలు ఎన్. వెంకట నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా హెచ్‌ఎం సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేసి పూజాకార్యక్రమాలు చేసి ఉపాధ్యాయ దినోత్సవం గురించి మాట్లాడుతూ పిల్లల భవితవ్యాన్ని తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువుదేనని, సర్వేపల్లి రాధాకృష్ణన్ ఒక సామాన్య ఉపాధ్యాయుడిగా ఉండి తర్వాత భారతదేశం నకు రెండో రాష్ట్రపతిగా, మహాతత్వవేత్తగా ఉండి విద్య పట్ల ప్రేమ, భోదన పై చూపిన తపన కారణంగా అయన పుట్టినరోజు ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. తర్వాత విద్యార్థులు ఉపాధ్యాయులకు జరిపిన ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేసారు చివరిగా ఉపాధ్యాయులందరికి విద్యార్థుల శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు ఎన్.వెంకట నాయుడు, ఉపాధ్యాయులు సి రాజశేఖర్ రెడ్డి, బి. సూరుడు నాయక్, అంగడి నాగేంద్ర, నాగరాజు నాయక్, మధుసూదన్ రెడ్డి వళ్ళిసాహెబ్, సరోజ వాణి విజయలక్ష్మి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సేవాశ్రమంలో పునరుద్ధరణ పనులు



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కాశినాయన మండలంలోని ఓబులాపురం గ్రామ సమీపంలో సగిలేరు నది ఒడ్డున ఉన్న వివేకానంద సేవాశ్రమంలో పునరుద్ధరణ పనులు మొదలుపెట్టారు. ఈ సందర్భంగా సేవాశ్రమం వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సింగల్ రెడ్డి రామకృష్ణారెడ్డి సహకారంతో వృద్ధులు నడవడానికి అనుకూలంగా టైల్స్ వేయిస్తున్నామన్నారు. ఆత్మీయుల సహాయంతో ఆశ్రమం మొత్తం పెయింటింగ్, స్ఫూర్తివంతమైన వాక్యాలు, సందేశాత్మక చిత్రాలను గీయిస్తున్నామన్నారు. శాశ్వతంగా ఉండేలా వేదికను నిర్మిస్తున్నామన్నారు. తమ సేవా సంస్థ ప్రారంభించి 15 ఏళ్లు అయిన సందర్భంగా వార్షికోత్సవ వేడుకలు చేయడానికి ఈ అభివృద్ధి పనులు చేపట్టామని ఆయన తెలిపారు. తమ ఆశ్రమం ద్వారా సమాజానికి మంచి సందేశం ఇచ్చేలా మెరుగులు దిద్దుతున్నామని పేర్కొన్నారు. ఎటువంటి ఆదరణ లేని అభాగ్యులకు ఉచితంగానే ఆశ్రయం కల్పిస్తామని, వారి ఆరోగ్య పరిస్థితిని బట్టి వసతులను ఏర్పాటు చేశామని చెప్పారు.

## ఆర్యవైశ్య సంఘ కార్యకలాపాల సేవకునికి సన్మానం



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** ఆర్య వైశ్య సంఘ కార్యకలాపాలలో విశిష్ట సేవలందిస్తున్న దుద్దే పుల్లయ్యని ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఘనంగా సత్కరించారు. వివరాల్లోకి వెళితే పాత్రికేయ రంగంలో మరియు ఆర్య ఆర్యవైశ్య సంఘ విభాగాలలో చురుకుగా పనిచేస్తూ అమ్మవారి సేవలలో విశిష్ట సేవలు అందిస్తున్న పాత్రికేయ మిత్రుడు పుల్లయ్యను వాసవి క్లబ్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్, జోనల్ చైర్ పర్సన్ సగల మహేంద్ర బాబు, డివిజన్ చైర్ పర్సన్ నాగభూషణం ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు శ్రీనివాసులు మహిళా మండలి మరియు వనితా క్లబ్ అధ్యక్షురాలు మేడ సుబ్బరత్నమ్మ మరి ఇతర ఆర్యవైశ్య సంఘ సభ్యులు దుష్యాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేస్తూ తను ఎంచుకున్న రంగంలో మరింత రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు మరియు అనుబంధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌ఐవి పై యువతకు అవగాహన అవసరం

### డిఎంహెచ్‌ఓ డాక్టర్ నాగరాజు



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ , జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆద్వర్యంలో యూత్ ఫెస్ట్ 2025-26లో బాగంగా శనివారం 5 కె రెడ్ రన్ మారథాన్ నిర్వహించారు. డిఎంహెచ్‌ఓ డాక్టర్ కె.నాగరాజు, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టిబి అధికారి డాక్టర్ యస్.రవి బాబు, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ భాస్కర్,జిల్లా క్రీడాశాఖాదికారి జగన్నాథ్ రెడ్డి,వైవియు ఎన్.ఎస్.ఎస్ కోర్డినేటర్ లు పచ్చ జెండా ఊపి ప్రారంబించారు. ఈ 5 కె రెడ్ రన్ మారథాన్ మహావీర్ సర్కిల్ కొత్త కలెక్టరేట్ రోడ్డు నుంచి రిమ్స్ బ్రిడ్జి వరకు, యూటర్న్ తీసుకుని మహావీర్ సర్కిల్ వరకు చేరుకుంది. ఈ మారథాన్‌లో వివిద కళాశాలలకి చెందిన 150 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా డి.ఎమ్.హెచ్.ఓ మాట్లాడుతూ యువతీ యువకులు హెచ్‌ఐవి,ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అలాగే తమ మిత్రులకు, కుంటుంబ సభ్యులకు హెచ్‌ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కలిగించాలని తెలిపారు. జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టిబి అధికారి డాక్టర్ మాట్లాడుతూ హెచ్‌ఐవి, ఎయిడ్స్ వ్యక్తుల పట్ల వివక్ష చూపకూడదని వారి పట్ల ప్రేమ,అబిమానాలు కలిగి ఉండాలన్నారు. క్లస్టర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మాట్లాడుతూ హెచ్‌ఐవి, ఎయిడ్స్ కి చికిత్స ఉందని, దీనిపై అనుమానాలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచిత పరీక్షలు చేయించుకోవచ్చని తెలిపారు. ఈ 5 కె రెడ్ రన్ మారథాన్‌లో అబ్బాయిల విభాగంలో మొదటి బహుమతి జి.సింహాచలం (గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్ ,కడప), రెండవ బహుమతి డి. సికిందర్ (గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్, కడప) గెలుపొందడం జరిగినది. అమ్మాయిల విభాగంలో మొదటి బహుమతి శిరీష(గవర్నమెంట్ పాలిటెక్నిక్ విమెన్ కాలేజీ, కడప), రెండవ బహుమతి వి.కీర్తి (గంగాభవాని కాలేజీ) గెలుపొందారు. ట్రాన్స్ జెండర్స్ విభాగంలో మొదటి బహుమతి పింకి (యస్.బి.ఆర్.టి.మ్. కాలేజ్, కడప), రెండవ బహుమతి సి. మహేష్ (యస్.వి.డి.సి డిగ్రీ కాలేజీ, కడప) గెలుపొందారు. మారథాన్ లో మొదటి ,ద్వితీయ బహుమతి పొందిన విద్యార్థినీ విద్యార్థులు రాష్ట్ర స్థాయి లో సెప్టెంబరులో జరిగే మారథాన్ లో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమ లో డాక్టర్ గురువయ్య ఏఆర్టీ మెడికల్ ఆఫీసర్, స్టెప్ మేనేజర్ సుబ్బారాయుడు, స్టాటిస్టికల్ ఆఫీసర్ రమేష్ రెడ్డి, అసిస్టెంట్ మలేరియా అధికారి వెంకట్ రెడ్డి, స్పోర్ట్స్ కోచ్ లు అమృత్,కళ్యాణ్ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అదికారులు డిస్ట్రిక్ట్ సూపర్వైజర్ ప్రసాద్, సాదిక్,అఫ్రోజ్, సిలార్, సిడిఎస్ యన్.జి.ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.ఏసురత్నం వారి సిబ్బంది, ఐసీటీసీ స్టాఫ్ కౌన్సిలర్ చంద్రయ్య, లాబ్ టెక్నీషియన్ జాకీర్, లింక్ వర్కర్ అల్లవల్లి, వారి సిబ్బంది,సిఎస్సీ సిబ్బంది పద్మావతి, వైద్య ఆరోగ్య శాఖ, వివిద కళాశాలల ఆద్యాపకులు, పోలీస్ సిబ్బంది, 108 సిబ్బంది, జిల్లా స్పోర్ట్ విబాగానికి చెందిన శిక్షణ అధికారులు పాల్గొన్నారు.

## స్నేహిత అమృత హస్తం సేవాసమితికి సేవా రత్న అవార్డు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల స్నేహిత అమృత హస్తం సేవాసమితి కి రాష్ట్ర స్థాయి సేవా రత్న అవార్డు లభించింది. చాలా కాలంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తుగా ప్రజా సంకల్ప ఆధ్వర్యంలో ఈ అవార్డు ను ఆదివారం కడప నగరం బాలాజీ నగర్ లోని శ్రీ హరి డిగ్రీ కళాశాల సమావేశ మందిరం లో సేవాసమితి బృందం కి ఈ అవార్డు అందజేయనున్నారు. సేవాసమితి బృందం కుటుంబ సభ్యులతో కలిసి విచేయవలసినదిగా ప్రజా సంకల్ప వేదిక జాతీయ కమిటీ కేంద్ర కార్యాలయం ప్రతినిధి ప్రేమనాథ్ ఆహ్వానం పలికినట్లు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తెలిపారు. సేవలల్లో తమ సంస్థ కి అవార్డు రావడం ఎంతో సంతోషం గా ఉందని ఆయన వెల్లడించారు.

## ప్రభుత్వం నిర్ణయాన్ని విరమించుకోవాలి

### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని ఆయా ప్రభుత్వ వైద్య కళాశాలలు, అనుబంధ ఆసుపత్రులను ప్రైవేట్ పరం చేయాలన్న నిర్ణయాన్ని విరమించుకోవాలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఈ నిర్ణయం దురదృష్టకరమన్నారు. ఈ నిర్ణయం పట్ల పేద విద్యార్థులు వైద్య విద్యకు, పేదలు ఉచిత వైద్యానికి దూరం అవుతారన్నారు. టిడిపి వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు వైద్య విద్యను ప్రైవేట్ పరం చేయవద్దని అనేవారన్నారు. అందుకు పూర్తి విరుద్ధంగా టిడిపి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ వ్యవహారం గర్హనీయమని మండిపడ్డారు.

## ఆకాంక్షాత్మక సమితిలో చింతకొమ్మదిన్నె పి. హెచ్. సి.కు ప్రతిష్టాత్మక పురస్కారం



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** కడప శివార్లలోని మాదవి కన్వెన్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరిగిన కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణలో అమలవుతున్న సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా, ఆకాంక్షాత్మక సమితి చింతకొమ్మదిన్నె లో నిర్వహించిన కార్యక్రమంలో చింతకొమ్మదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అత్యుత్తమ పనితీరుకు గాను మెరిటోరియస్ సర్టిఫికెట్లను అందుకుంది. ఈ సందర్భంగా కమలాపురం శాసనసభ్యులు కృష్ణ చైతన్య రెడ్డి , జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ జారీ చేసిన పురస్కారాలను వైద్యాధికారులు డా. రాఘవేంద్ర, డా. సునీత, ఆస్పత్రి సిబ్బంది, క్షేత్ర పర్యవేక్షకులు, సి. హెచ్. ఓ.లు, ఏ. యన్.యం.లు మరియు ఆశా కార్యకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో, జిల్లా కార్యక్రమ నిర్వహణాధికారి మాట్లాడుతూ "ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో చేరుకున్నారు. ఏడు ఆరోగ్య సూచికల్లో ఐదు సూచికలపై 100% విజయాన్ని, మిగిలిన రెండింటిలో 95% పైగా విజయాన్ని సాధించారు. ఈ సందర్భంగా, జిల్లా వైద్య మరియు ఆరోగ్యాధికారి డా. నాగరాజు మాట్లాడుతూ చింతకొమ్మదిన్నె పి. హెచ్. సి.సిబ్బంది చూపిన కట్టుబాటు, సమర్థత, మరియు సేవాభావం అభినందనీయమైనది. గ్రామీణ ఆరోగ్య రంగంలో ఇది ఒక ఆదర్శ మోడల్ గా నిలుస్తుంది."ఈ ఘనత గ్రామీణ ప్రాంతాలలో సేవలందిస్తున్న ఆరోగ్య సిబ్బందికి ప్రేరణగా నిలుస్తుందని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ఆరోగ్య శాఖ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్.ఎల్.బి సెమిస్టర్ పరీక్ష ఫలితాలు వెల్లడి



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** యోగివేమన విశ్వవిద్యాలయం ఎల్.ఎల్.బి (మూడేళ్ల, ఐదేళ్ల) మొదటి సెమిస్టర్ పరీక్ష ఫలితాలను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు శనివారం సాయంత్రం తన ఛాంబర్లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్.ఎల్.బి (ఐదేళ్ల) మొదటి సెమిస్టర్ పరీక్షల్లో 50.42 శాతం మంది, ఎల్.ఎల్.బి (మూడేళ్ల) మొదటి సెమిస్టర్ ఫలితాల్లో 17.63 శాతం మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఫలితాల విడుదల కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.పద్మ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కె ఎస్ వి కృష్ణారావు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు



**కడప క్రైమ్, మెజర్‌న్యూస్:** కడప జిల్లా వ్యాప్తంగా శనివారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ కార్యక్రమాలు జరిగాయి. పోలీస్ అధికారులు మాట్లాడుతూ, రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వా రా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా వాహనదారులకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు: మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, అలా చేస్తే వారి తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది ప్రాణాలను కాపాడుతుందని తెలిపారు, వేగంగా, అతిగా లోడ్ చేసి వాహనాలు నడపడం ప్రమాదకరమని, దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడప డం అత్యంత ప్రమాదకరమని, డ్రంకెన్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రోడ్డు భద్రతపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణాలు చేయాలని పోలీసులు కోరారు.

# అంజన్నకు విశేష పూజలు



**సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామి వారికి పంచామృతాభిషేకం, సహస్రనామా ర్చన, అష్టోత్తర శతనామావళి, ఆకు పూజ, దళిత పూజ కైకర్యాల అనంతరం ఆంజ నేయ స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు పండితులు మాట్లాడుతూ , సింహాద్రిపురం గ్రామంలో ఎంతో పురాతనమైన ఈ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రతి శనివారం మంగళవారం విశేష పూజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు చెల్లించుకోవడం జరుగుతోందని అందులో భాగంగా శనివారం రోజుల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు శ్రీనివాసచార్య భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 12 ఏండ్లుగా మంచానికే పరిమితమైన బాధితురాలికి పెన్షన్ ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం న్యాయమా?

## సిపిఐ మండల కార్యదర్శి సునీల్ కుమార్ డిమాండ్



**కలసపాడు మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి వారి అర్హతను బట్టి పెన్షన్ కేటాయించడంలో అధికారులు మొండి వైఖరితో పేదవాడి నోటికాడి కూడును గద్దలకు వేస్తున్నారని కలసపాడు మండల సిపిఐ కార్యదర్శి గుడిమే సునీల్ కుమార్ ఆరోపించారు. శనివారం కలసపాడులో సిపిఐ మండల కార్యదర్శి గుడిమే సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. ఎంతోమంది అర్హత లేని వారు తమకు అనుకూలంగా ఉండే వారికి అక్రమంగా పెన్షన్లు పొందుతున్నారని, ఆయన ఆరోపించారు. మండలంలోని ముద్దం వారి పల్లె గ్రామ యాదవ కాలనీకి చెందిన బొజ్జ ఇందిరమ్మ %ఘ/శీ% రామచంద్రయ్య అను ఈమెకు గత 12 సంవత్సరాల నుంచి పెరాలసిస్ వ్యాధితో బాధపడుతున్నదని ఈమెకు సదరం సర్టిఫికెట్ నందు 75% అర్హత ఉన్న కేవలం ఈమెకు పింఛను 6000 మాత్రమే ఇవ్వడంలోని మతలబు ఏమిటో అర్థం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంచానికి పరిమితమైన బాధితురాలు ఇందిరమ్మ కు 6000 పెన్షన్ రావడం చాలా దారుణమని వ్యాధి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ అధికారులు సదరం సర్టిఫికెట్ మంజూరు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ మంజూరు చేయాలని మండలంలో పింఛను సరిగా అందడం లేదని అర్హత లేకుండా సదరం సర్టిఫికెట్ సంపాదించుకొని వేలాది రూపాయలు పింఛన్లు తీసుకుంటున్నారని సునీల్ కుమార్ ఆరోపించారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈమెకు న్యాయం చేయాలని కోరారు. లేని పక్షంలో జిల్లాలోని అన్ని మండలాలలో సిపిఐ ఆధ్వర్యంలో అనర్హులైన వారు ఎక్కడెక్కడ లబ్ది పొందు తున్నారో అలాంటి పెన్షన్ పొందుతున్న వారీ వివరాలను బహిరంగ పరిచి. వాటన్నిటిని ఏ విధంగా మంజూరు చేశారు అనర్హులైన వారి వివరాలను కూడా బహిర్గతం చేయడానికి వెనుకాడేది లేదని ఇప్పటికైనా సంబంధిత అధికారులు అర్హులైన పేదల కడుపు కొట్టకుండా వారికి జీవన ఉపాధి సౌకర్యం కల్పించి పేద కుటుంబాలను ఆదుకోవాలని ఆయనఅధికారులను కోరారు.

# వివాహిత మహిళ అదృశం



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన గాలి అనూష 25 సంవత్సరాలు భర్త సాయి గత నెల ఆగస్ట్ 15వ తారీఖున నుంచి కనబడడం లేదని అనుష తండ్రి గాలి ప్రసాద్ తెలపడం జరిగింది. ఎక్కడ వెతికిన కనపడకపోవడంతో శనివారం ప్రసాద్ ఆత్రుతతో కలసపాడు పోలీస్ స్టేషన్ కి వెల్లి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు అయినట్లు కలసపాడు హెడ్ కానిస్టేబుల్ విజయకుమార్ తెలిపారు. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే కలసపాడు ఎస్ఐ తిమోతి సెల్ నెంబర్ 9121100632 గల నెంబర్ను సంప్రదించవలసిందిగా పోలీసులు తెలిపారు.

# అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలం ఎగువ రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శనివారంఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలుగా అవార్డు పొందినటువంటి శ్రీమతి మెర్సీ మలిని ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయు రాలు మాట్లాడుతూ విద్య యొక్క గొప్పతనాన్ని, గురువు యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ విద్యార్థిని విద్యార్థుల యొక్క భవిష్యత్తును ఎలా మలుచుకోవాలో, భావిభారత పౌరులుగా ఎలా తయారు కావాలో, క్రమశిక్షణతో ఎలా మెలగాలో విద్యతో పాటు అన్ని రంగాలలో ముందుకు రావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా అవార్డును పొందినటువంటి మెర్సీ మాలిని ని ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులంతా ఉపాధ్యాయ బృందాన్ని తనదైన శైలిలో ఘనంగా సన్మానించడం జరిగింది. చివరిగా విద్యార్థులు సాంస్క కార్యక్రమాలు నిర్వహించి అందరినీ అలరింపజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండలాధ్యక్షుడు బాల ఓబయ్య పిఈటి రవి మరియు ఉపాధ్యాయుని ఉపా ధ్యాయ బృందం పాల్గొన్నారు .

## ఘనంగా వెంకన్న ఆలయంలో సప్త శనివారాల వ్రతాలు



**సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం పురస్కరించుకుని సప్త శనివార వ్రతాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఏడు వారాల వ్రతా పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న మహిళలకు వడ్డీతో చెల్లింపు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ముందుగా మహాగణపతి పూజ పుణ్యావచనం శ్రీదేవి భూదేవి శ్రీ వెంకటేశ్వర స్వామికి పంచామృత అభిషేకం, శాస్త్ర నామావళి, అష్టోత్తర శతనామావళి తదితర పూజా కైకరియా కార్యక్రమాల అనంతరం వెంకన్న ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పై కార్యక్రమాలు ఆలయ అర్చకులు జంగంపల్లి శ్రీ పవన్ కుమార్ శర్మ 7 వారాల వ్రత పూజలు శాస్త్రృత్తంగా నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వహకులు ఏర్పాటు చేసిన తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కల్లూరు గ్రామానికి చెందిన చిట్టి పోయిన బాలరాజు (41) అనే వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. శనివారం పోలీసులు తెలిపిన వివరాల మేరకు 2024 సంవత్సరం జూన్ 18 తేదీన స్థానిక రైల్వే స్టేషన్ నుంచి తమ స్వగ్రామానికి బయలుదేరారు మార్గమధ్యంలో పోట్లదుర్తి గ్రామం వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొన్న సంఘటనలో చిట్టి పైన బాలరాజు తీవ్రం గా గాయపడి అపస్మారక స్థితిలోకి వెళ్లగా మిగిలిన ఐదు మందికి రక్త గాయాలయ్యాయి. ఈ నేపథ్యంలో బాలరాజు సంవత్సరం పాటు మెరుగైన వైద్యం తీసుకున్నప్పటికీ కోలుకోలేక మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

# రేషన్ బియ్యం స్వాధీనం

**చెన్నూరు మేజర్ న్యూస్:** అక్రమంగా తరలించేందుకు గోదాములో నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని సిబ్బందితో కలిసి స్వాధీనం చేసుకున్నట్లు సీఐ కృష్ణారెడ్డి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు చెన్నూరు మండల పరిధిలోని పాలెంపల్లి వద్ద చందశేఖర్ రెడ్డి గోదాములో అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉంచిన 18 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.